

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

మంగళవారం,8 జులై 2025 | 8 పేజీలు

ప్రతి కుటుంబానికి సుపరిపాలన సంక్షేమం అందించడమే

# కూటమి ప్రభుత్వ సంకల్పం

- సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో శాసనసభ్యులు వనమాడి కొండబాబు



**కాకినాడ, మేజర్‌న్యూస్ :** ప్రతీ కుటుంబానికి సుపరిపాలన సంక్షేమం అందించడమే కూటమి ప్రభుత్వ సంకల్పంఅని కాకినాడ సిటీ శాసన సభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా సోమవారం స్థానిక 10& 25 డివిజన్లో పర్యటించి ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వంఏడాది పాలనలో ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలను వివరించివారిసమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాష్ట్రానికి సుస్థిరతను, సమగ్ర అభివృద్ధిని, ప్రతి ఒక్కరికి సమాన అవకాశాలను తీసుకొస్తుందని,నైతిక విలువలతో పారదర్శకతతో అత్యాధునిక సాంకేతికతను వినియోగిస్తూ సుపరిపాలన దిశగాపయనిస్తుందని, గ్రామీణాభివృద్ధి సమగ్ర సదుపాయాలు,ఉపాధి అవకాశాల సృష్టి, పరిశ్రమల ప్రోత్సాహం,విద్య,వైద్యరంగాలలోనాణ్యతను మెరుగుపరచడం జరుగుతుందని, గతంలో ప్రారంభించిన అభివృద్ధి పనులను తిరిగి ప్రారంభించడం, కొత్త పెట్టుబడులు ఆకర్షించడం, యువతకు ఉపాధి కల్పించడం, మహిళలకు సాధికారతను మరింత

తరువాయి 2లో..

# పేదరిక నిర్మూలన లక్ష్యంగా అధికారులు పని చేయాలి..



- జిల్లా కలెక్టర్ మహేష్‌కుమార్ పిలుపు

**అమలాపురం,మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ దాతలు, ప్రజలు భాగస్వామ్యంతో సమాజంలోని పేదరిక నిర్మూలన లక్ష్యంగా నియోజకవర్గ ప్రత్యేక అధికారులు పనిచేయాలని జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ పిలుపుని చ్చారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ నందు నియోజకవర్గ ప్రత్యేక అధికారులు సచివాలయ సంక్షేమ, డిజిటల్ సహాయకులతో సమావేశం నిర్వహించారు. పి4 కార్యక్రమం విధి విధానాల పట్ల సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ఉన్నత స్థితిలో ఉన్న 10 శాతం మందిని అట్టడుగున ఉన్న 20 శాతం మంది పేదలకు దత్తత తీసుకునేవారికి అందగానిలిచి పేదరికం నుంచి పైకి తీసుకురావాలన్నదే పథక ఆశయమన్నారు.పి4అనగా సంపన్న కుటుంబాలను (మార్గ దర్శకులు) ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలతో (బంగారు కుటుంబం)తో అనుసంధానం చేయాలన్నారు. బంగారు కుటుంబాన్ని దత్తత తీసుకుని వారి అవసరానికి నిధులు సమకూర్చాలన్నారు. ఒక కుటుంబానికి దీర్ఘకాలిక మార్గదర్శకం మరియు ఆర్థిక సహాయం అందించి వారిని స్వయం సమృద్ధి వైపు నడిపించి విద్య, ఉపాధి ఆర్థిక స్థిరత్వంలో వారికి మార్గ నిర్దేశం చేయాలన్నారు. వ్యక్తిగత కుటుంబ గ్రామస్థాయిలో నిర్దిష్ట అవసరాన్ని తీర్చడానికి ఒకేసారి ఆర్థిక సహాయం అందించడం పిల్లల విద్య, చిన్న వ్యాపారానికి మద్దతు ఇవ్వడం గ్రామంలో మౌలిక సదుపాయాలు మెరుగుపరచడం వంటివి చేయాలన్నారు. అంబేద్కర్ మేధాశక్తి గురించి తెలిసి నాటి బరోడా రాజు సాయాజీరావు అండగా

తరువాయి 2లో..

## ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో

# వైద్యుల పాత్ర కీలకం - మంత్రి దుర్గేష్

- లయన్స్ క్లబ్ నిర్వహించిన డాక్టర్స్ డే కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రి దుర్గేష్,ఎమ్మెల్సీ వంక రవీంద్రనాథ్
- డాక్టర్స్‌డే సందర్భంగా వైద్యులకు ఘన సన్మానం




**పెరవలి,మేజర్‌న్యూస్ :** ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో వైద్యుల పాత్ర కీలకమని, వారి నిస్వార్ధ సేవలు వెలకట్టలేము అని ఆంధ్రప్రదేశ్ పర్యాటక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. పెరవలి మండలం లయన్స్ క్లబ్ వారు జూలై 6 వ తేదీన పెరవలి దీపిక ఫంక్షన్ హాల్ నందు నిర్వహించిన డాక్టర్స్ డే కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రి దుర్గేష్ ఎమ్మెల్సీ వంక రవీంద్రనాథ్‌లు హాజరయ్యారు.

ఈసందర్భంగా మంత్రి దుర్గేష్ పెరవలి మండలం లైన్స్‌క్లబ్ వ్యవస్థాపకులు శాసనమండలి సభ్యులు వంకా రవీంద్రనాథ్ చేతుల మీదుగా విష్ణు దంత వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏవి రామరాజు, పెరవలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు రాజనాల ప్రసాద్, కానూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు

తరువాయి 2లో..

## ఎమ్మెల్యే శిరీష దేవికి

# బ్రహ్మరథం పట్టిన కూనవరం ప్రజలు



**కూనవరం,మేజర్‌న్యూస్ :** సుపరిపాలన కార్యక్రమంలో భాగంగా అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరంనియోజకవర్గం కూనవరం మండలంలో పలు గ్రామాల్లో పర్యటించడం జరిగింది పర్యటించిన ప్రతి గ్రామంలో కూడా ప్రజలు ఆమెకు బ్రహ్మరథం పట్టారు. పర్యటించిన గ్రామాల్లో కావవరంలో పలువురు ఎమ్మెల్యే శిరీషదేవికి పలు సమస్యలపై వినతులు అందించడం జరిగింది. వారిలో 70 శాతం వికలాంగుల సర్టిఫికెట్ ఉన్న పెన్షన్ రావడంలేదని మాకు పెన్షన్ ఇప్పించాలని బాధితుడు చింత కృష్ణ ఎమ్మెల్యేకి వినతి పత్రం అందించడం జరిగింది.అలాగే అలాగే వెళ్ళిన ప్రతి గ్రామంలో కూడా పోలవరం ప్రాజెక్టు ప్రధాన సమస్యగా ప్రాజెక్టు కడితే మండలంలో ఉన్న 48 గ్రామాలు మునిగి పోతాయని కానీ కొన్ని గ్రామాలను మాత్రమే పరిగణనలోకి తీసుకుంటున్నారని మండలం మొత్తం ఒక యూనిట్‌గా తీసుకోవాలని గ్రామస్తులు వినతిపత్రం అందించడం జరిగింది. పర్యటనలో భాగంగా ఎమ్మెల్యే

తరువాయి 2లో..

## ఖాతాదారులకు

# మెరుగైన సౌకర్యాలు అందించాలి

డిసిసిబి చైర్మన్ తుమ్మల బాబు..
బ్యాంకింగ్ రంగంలో కొత్త సాంకేతికతను ఉద్యోగులు అందిపుచ్చుకోవాలి
శిక్షణతో పనితీరు, నైపుణ్యాలు పెంపొందించుకోవాలి
ఖాతాదారులకు మెరుగైన వేగవంతమైన సౌకర్యాలు అందించాలి
బ్యాంకు చట్టాలు-నిబంధనలు అవగాహన చేసుకోవాలి

**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** డిసిసిబి పరిధిలోని సహకార ఉద్యోగులకు శిక్షణ అనేది వారి పనితీరు మెరుగుపరచుకోవడానికి, నైపుణ్యాలను పెంచడానికి, ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించడానికి ఎంతగానో ఉపయోగపడ తాయని డిసిసిబి చైర్మన్ తుమ్మల బాబు అన్నారు. రాజమహేంద్రవరంలోని రామదాసు సహకార శిక్షణ కేంద్రంలో సహకార



తరువాయి 2లో..

# ఈనెల 10 వరకు వీధి విక్రయదారుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ



**-జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి**

**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్** : నగరపాలక సంస్థ పరిధిలో వీధి విక్రయదారుల నూతన గుర్తింపు కార్డుల దరఖాస్తులు స్వీకరణకు ఈనెల 10 వ తేదీతో గడువు ముగుస్తుందని జిల్లా కలెక్టర్, కమిషనర్ పి.ప్రశాంతి ఓ ప్రకటనలో తెలిపారు. వీధి వ్యాపారుల సంక్షేమానికి నగరపాలక సంస్థ కట్టుబడి ఉందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. గత నెల రోజులుగా రిజిస్ట్రేషన్ ప్రక్రియ జరుగుతుండగా.. వీరందరికీ త్వరలోనే ఐడీ కార్డులు, వెండింగ్ సర్టిఫికెట్లు అందజేస్తామన్నారు. ఆర్ఎంసి నూతనంగా ఇచ్చే కార్డులే ప్రామాణికమని.. కనుక నగరంలోని ప్రతి వీధి వ్యాపారి నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని మెప్మా విభాగంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. లేదా మీమీ ప్రాంత పొదుపు సంఘాల ఆర్పీలను కానీ, సచివాలయ వెల్ఫేర్ సెక్రటరీలను సంప్రదించవలసిందిగా సూచించారు. ఇందుకోసం వ్యక్తిగత ఫోటో (వ్యాపారం చేయుచున్న వ్యక్తి పాస్ పోర్ట్ ఫోటో), డిక్లరేషన్ పత్రం, నివాసపత్ర ఆధారం, గతంలో స్ట్రీట్ వెండర్ గుర్తింపు కార్డు నకలు, నగరపాలక సంస్థ జారీ చేసిన గుర్తింపు కార్డు నకలు, ఆధార్ కార్డు, అర్జీదారుని ఫోన్ నెంబర్, బ్యాంకు అకౌంట్ నకలు తదితర గుర్తింపు పత్రాలతో అర్జీలను సమర్పించవలసి ఉంటుందన్నారు. అర్జీల స్క్రూటిని అనంతరం శాశ్వత గుర్తింపు కార్డులను వీలైనంత త్వరలో మంజూరు చేస్తామని, వీటి ఆధారంగా జోన్ల కేటాయింపు చేపడతామన్నారు. కనుక ప్రతి ఒక్క తోపుడు బండి వ్యాపారి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని.. ఏమైనా సందేహాలు ఉన్నచో 7901610072 నెంబర్ కు కాల్ చేయవలసిందిగా తెలియజేశారు.

# మెగా పేరెంట్-టీచర్ మీటింగ్ 2.0 విద్య ఉత్సవంగా నిర్వహించాలి

**- వివిధ రకాల అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశాలు**



**కాకినాడ, మేజర్‌న్యూస్** : జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రయివేట్, ఎయిడెడ్ యాజమాన్యాలలోని పాఠశాలు, జూనియర్ కళాశాలు, సాంకేతిక విద్యా సంస్దలలో ఈ నెల 10వ తేదీన మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ 2.0 కార్యక్రమాలను విద్యా ఉత్సవంలా నిర్వహించేందుకు పటిష్టమైన ఏర్పాట్లు చేపట్టాలని నియోజకవర్గ ప్రత్యేకాధికారులు, మండల అధికారుల, విద్యాశాఖ అధికారులను జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి ఆదేశించారు.సోమవారం ఉదయం ఆయన కలెక్టరేట్ కోర్టు హాలు నుండి నియోజకవర్గ ప్రత్యేకాధికారులు, మండలఅధికారుల, విద్యాశాఖ అధికారులతో ఈ అంశంపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి మెగాపిటియం-2.0కార్యక్రమ నిర్వహణలో చేపట్టవలసిన చర్యలను వివరించారు.తల్లిదండ్రులు,ఉపాధ్యాయుల పరస్పర అవగాహన, సహకారాలతో విద్య, వ్యక్తిత్వ పరంగా విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దేం దుకు, విద్యారంగంలో ఉత్తమ ప్రమాణాలను నెలకొల్పేందుకు పేరెంట్ టీచర్ మీటింగ్ 2.0 కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం బృహత్తర స్థాయిలో నిర్వహిస్తోందని తెలిపారు. ఇందులో భాగంగా జిల్లాలోని 1260 ప్రభుత్వ, 596 ప్రయివేట్, 20 ఎయిడెడ్ ఫాఠశాలలు వెరసి మొత్తం 1876 పాఠశాలన్నిటిలో చదువుతున్న 2,78,932 మంది విద్యార్థులు, అలాగే 141 ప్రభుత్వ, ప్రయివేట్ జూనియర్ కళాశాల్లోని 45,344 మంది విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల భాగస్వామ్యంలో ఈ మెగా పిటియం-2.0 కార్యక్రమాలను ప్రభుత్వ నిర్ధేశాలకనుగుణంగా నిర్వహించనున్నామ న్నారు. కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లను అన్ని పాఠశాలు, కళాశాలల్లో 9వ తేదీ నాటికే ప్రణాళికాబద్ధంగా స్కూల్ మేనేజ్మెంట్ కమిటీలు, పేరెంట్-టీచర్ అసోసియేషన్లు, ప్రధానోపాధ్యాయుల సమన్వయంతో పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. ఇందుకు అంశాల వారిగా అనుసరించాల్సిన ప్రత్యేక చెక్ లిస్టును కలెక్టర్ సూచించారు. మెగా పిటియం నిర్వహణ పర్యవేక్షణకు కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు ఏర్పాట్ల ప్రగతిని సమీక్షించడం జరుగుతుందని తెలిపారు.ప్రత్యేక అధికారులు ప్రజా ప్రతినిధులను,స్థానిక ప్రముఖులను ఆహ్వానించి కార్యక్రమంలో భాగస్వాములను చేయాలన్నారు. ఆహ్వానం, బడ్జెట్, కొనుగోళ్లు, పాఠశాల పరిశుభ్రత, సుందరీకరణ, పర్యావణ భద్రత, రెసెప్షన్, సిట్టింగ్ ఏర్పాట్లు, ప్రగతి నివేదిక తయారీ, సాంస్కృతిక, క్రీడా కార్యక్రమాలు, ఆహారం, త్రాగునీరు, క్రమశిక్షణ, పార్కింగ్, వైద్య సహాయం, గ్రీన్ పాస్ పోర్టు, డాక్యుమెంటేషన్, ఫొటో, వీడియో కవరేజి, తల్లికి వందనం, మీడియా కవరేజిల కొరకు కమిటీలను ఏర్పాటు చేసి ఆయా విధులను అప్పగించాలని తెలిపారు. విద్యార్థుల ద్వారా వారి తల్లిదండ్రులు అందరూ ఈ కార్యక్రమంలో తప్పక పాల్గొనేలా ఆహ్వానించి, హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులు అందించాలని,విద్యార్థి వికాశంపై వారికి వివరించాలన్నారు. గ్రీన్ పాస్ పోర్టు-అమ్మ పేరుతో ఒక మొక్క కార్యక్రమం క్రింద ఆశక్తి కలిగిన విద్యార్థి ఇంటి దగ్గర గాని, పాఠశాలలో గాని, పబ్లిక్ స్థలంలో ఒక మొక్క నాటేందుకు అవసరమైన మొక్కలను మండల స్టాక్ పాయింట్ల నుండి ముందే సేకరించి అందుబాటులో ఉంచుకోవాలన్నారు. అమ్మపేరుతో మొక్క నాటి పోర్టల్ లో ఫోటోలు అప్ లోడ్ చేసిన విద్యార్థులకు గ్రీన్ పాస్ పోర్ట్ జారీచేయాలని తెలిపారు. తల్లికి వందనం అంశం ద్వారా అమ్మ గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించి, వారి తల్లులకు పువ్వులతో పాదాభివందన కార్యక్రమం నిర్వహించాలన్నారు.

పాఠశాలు, కళాశాలల్లో నిర్వహించిన మెగా పిటియం కార్యక్రమాలనుఫొటో,వీడియో డాక్యు మెంటేషన్ చేయాలని, కార్యక్రమం జరిగేపుడు తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు, ఎస్ఎంసి, పిటిఏ సభ్యులు, అతిధుల చిత్రీకరణ 30 నుండి 40 సెకండ్ల లైవ్ వీడియోలను లీప్ యాప్‌లోని పిటియం పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, అసిస్టెంట్ కలెక్టర్ మనీషా, డిఆర్ఓ జె.వెంకట్రావు, డిఈఓ పి.రమేష్, సమగ్ర శిక్ష ఏపిసి వేణుగోపాల్, నియోజకవర్గ ప్రత్యేకాధికారులు, మున్సిపల్ కమిషనర్లు, మండల అధికారులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే శిరీష దేవికి బ్రహ్మరథం పట్టిన కూనవరం ప్రజలు

**మొదటిపేజి తరువాయి**

కూనవరం వెళుతున్న రోడ్లు మర్రిగూడెం గ్రామం వద్ద స్కూల్ పిల్లలు మొత్తం రోడ్డు మీదకు రాగా వారితో ముచ్చటించి మీకు భోజనం ఎలా పెడుతున్నారని టీచర్లు సరిగా వస్తున్నారా అనివారితో ఒక ఫోటో దిగారు. అక్కడ నుంచి కూనవరం మండలం కోతలగుట్ట గ్రామంలో సొసైటీ ఆఫీస్ నందు ఎరువులను రైతు కురం సింగయ్యకు అందజేశారు. అక్కడనుండి ప్రభుత్వ హాస్పటల్ సందర్శించి రోగులతో ముచ్చటించారు. అలాగే రానున్న వరదల్లో దృష్టిలో పెట్టుకొని హాస్పిటల్లో మందులు అన్నీఉన్నాయా లేదాసరిచూసుకోవాలని సిబ్బందులకు సెలవు ఇవ్వద్దని ప్రజలతో మంచిగా మమేకమై వైద్యసేవలందించాలని వైద్యులకు సూచిం చారు. అక్కడనుండి కూనవరం గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు హెచ్ రాము ఇంటిని సందర్శించారు. అలాగే ఇటీవల మరణించిన ప్రముఖ వైద్యులు దుద్దుకూరి వెంకయ్య కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో అరకు పార్లమెంట్ అధికారప్రతినిధి ఏడవల్లి భాస్కరరావు ,తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు బరపాటి ప్రకాష్ రావు, సొసైటీ చైర్మన్ తోటకూరి వెంకటేశ్వరరావు, మాజీ జెడ్పిటిసి కన్యకా పరమేశ్వరి,ప గడేసుల ప్రేమ్ చందు, కాచవరం సర్పంచ్ సూదిపాకసాయిరమణ,నోముల సత్య నారాయణ, గడేసుల రంజిత్, గడ్డిపాటి ప్రసాద్ ,షేక్ రసూల్ , జనసేన మండల అధ్యక్షుడు నరేంద్ర, బిజెపి సీనియర్ నాయకులు నోముల రామారావు, బిజెపి మండల అధ్యక్షుడు కరక పవన్ కుమార్ ,సింగయ్య, చేలికాని ఉమామహేశ్వరరావు,సోడే మధుసూదన్, చూడే ధనలక్ష్మి , చింతం సాయి, సూదిపాక రాజారావు, వీరమల్ల సునీల్ ,హెచ్ రాము మరియు బూత్ ఇంచార్జిలో, యూనిట్ ఇన్చార్జులు పలువురు తెలుగుదేశం సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## ఖాతాదారులకు మెరుగైన సౌకర్యాలు అందించాలి

**మొదటిపేజి తరువాయి**

ఉద్యోగులకు ఇస్తున్న శిక్షణా తరగతులను సోమవారం ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా డిసిసిబి చైర్మన్ తుమ్మలబాబు మాట్లాడుతూ ఈ శిక్షణల ద్వారా బ్యాంకింగ్ రంగంలో రోజురోజుకీ అభివృద్ధి చెందుతున్న సాంకేతికతను అందిపుచ్చుకొని మెరుగైన సేవలుఖాతాదారులకు అందించేలా సమర్ధ వంతంగా పనిచేయగలుగుతారని అన్నారు. కొత్త నైపుణ్యాలు నేర్చుకోవడం వల్ల ఉద్యోగులు తమ కెరియర్లో ఎదగడానికి అవకాశం ఉంటుందన్నారు. శిక్షణ ద్వారా ఉద్యోగుల పనితీరు మెరుగు పడటం వలన బ్యాంకు పనితీరు మెరుగుపడుతుందన్నారు. అనంతరం శిక్షణ పూర్తిచేసిన ఉద్యోగులకుసర్టిఫికెట్స్ చైర్మన్ తుమ్మల బాబు చేతులమీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో డిసిఓఎం జగన్నాథరెడ్డి, డిఆర్ఎం కనకదుర్గారెడ్డి, ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ఆదిమూలపు వెంకటేశ్వరరావు, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి కుటుంబానికి సుపరిపాలన సంక్షేమం అందించడమే కూటమి ప్రభుత్వ సంకల్పం

**మొదటిపేజి తరువాయి**

బలోపేతం చేయడం కూటమి ప్రభుత్వ ప్రథమ లక్ష్యాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏరిపిల్లి రాము, మేడిశెట్టి ఈశ్వరరావు, మూగు రాజు, కోపనాతి నాగ కుమారి,చోడిపిల్లి సతీష్, పాలెపు నూకరాజు, మోస పేతురు, ఎరుపిల్లి అబ్బాయి, చోడిపిల్లి ప్రేమానందం, మాదే ఆంద్రీయ, మోస విజయ్, ఎరిపిల్లి సత్తిబాబు, కామాడి శ్రీను, పోలేటి నూకరాజు, కోమటి మసేనమ్మ, మూగు చిన్ని,తిరిదిఎల్లయ్యమ్మ,దూడ పావని, సూర్య కుమారి, వనమాడి వీరబాబు,సుచిత్ర, పోలినాటి ప్రసాద్, సత్తిబాబు, కొర్లయ్య, వాచిపల్లి సింహాద్రి, నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో వైద్యుల పాత్ర కీలకం - మంత్రి దుర్గేష్

**మొదటిపేజి తరువాయి**

డాక్టర్ హేమరాజు, డాక్టర్ పి తేజశ్రీ, పెరవలి మానస హాస్పిటల్ వైద్యుల గుడివాడ ధర్మతేజ, పెరవలి పశువైద్య అధికారి డాక్టర్ వానపల్లి చరణ్ ఫణీంద్ర, ఖండవల్లి పశువైద్యాధికారిని డాక్టర్ సల్మా, పశువైద్యాధికారిని డాక్టర్ అలహరి మౌనిక లను జాతీయ వైద్యుల దినోత్సవం సందర్బంగా ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ వైద్యవృత్తి అతి పవిత్రమైనదని, దేవుని తర్వాత వైద్యులకే ప్రతి ఒక్కరూ చేతులెత్తి నమస్కరించి గౌరవిస్తారన్నారు. కరోనా మహమ్మారి విపత్కర సమయంలో ఎనలేని సేవలందించిన డాక్టర్లకు, వైద్య సిబ్బందికి ప్రజలు రుణపడి ఉంటారన్నారు. కరోనా విది నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన డాక్టర్లకు ఘన నివాళులు అర్పించారు.

ప్రాణదాతలైన వైద్యులపై అక్కడక్కడా దాడులు చేయడం ఏమాత్రం క్షమార్హం కాదన్నారు. సమాజం క్షేమం కోరుతూ ఆరోగ్యవంతమైన సమాజం కోసం డాక్టర్లు కీలకపాత్ర పోషిస్తున్నారని, వారిని గౌరవించుకోవడం మన కనీస బాధ్యత అన్నారు. ఆరోగ్య భారత్,ఆరోగ్యాంధ్రప్రదేశ్ కు వైద్యులే ప్రధాన భూమిక పోషించాలని ఈ సందర్భంగా కోరారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకొచ్చిన ఏడాది కాలంలో ప్రజారోగ్య రంగాన్ని బలోపేతం చేశామని ఈ సందర్భంగా గుర్తు చేశారు. తమ సేవలను గుర్తించి సత్కరించిన పెరవలి మండలం లైన్స్ క్లబ్ సభ్యులకు సన్మాన గ్రహీతలైన వైద్యులు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో పిడిజి గట్టి మాణిక్యాలరావు, వంక రాజకుమారి, గాట్ సేవా కోఆర్డినేటర్ పుట్ట విజయశ్రీ, రీజినల్ చైర్పర్సన్ అల్లూరి గౌరీరావు, జోన్ చైర్ పర్సన్ మాదిరెడ్డి కృష్ణకుమారి, పెరవలి మండలం లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ దేవరపు వెంకటరాయుడు, సెక్రెటరీ సలాది ఉదయభాస్కరరావు, ట్రెజరర్ బూరుగుపల్లి రాజు తోపాటు పెరవలి మండలం లైన్స్ క్లబ్ సభ్యులు పెరవలి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన నాయకులు, పలువురు వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పేదరిక నిర్మూలన లక్ష్యంగా అధికారులు పనిచేయాలి

**మొదటిపేజి తరువాయి**

నిలిచారన్నారు.తదుపరిచదువులుపూర్తి చేసుకుని న్యాయవాదిగా ఆర్థికవేత్తగా రాజ్యాంగ రూపకర్తగా సాయాజీరావు అంబేద్కర్ను తీర్చిదిద్దారన్నారు. మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం శివ సుబ్రహ్మణ్యం అయ్యర్ దగ్గర శిష్యుడుగా చేరి శాస్త్రవేత్తగా రాష్ట్రపతి స్థాయికి ఎదిగారన్నారు. దిగజ వ్యాపారవేత్తలు టాటా గ్రూపు, అత్యంత ధనకులైన బిల్ గేట్స్ తదితరులు దాతృత్వ కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రపంచవ్యాప్తంగా 200 మందికి పైగా ధనవంతులు తన సంప దలో కనీసం 50% పైగా సామాజిక సంక్షేమ కార్యక్రమాలకు దానం చేశారన్నారు.

ఇదే కోవలో ఏపీలో పేదరికం తగ్గించి పేద కుటుంబాలను సాధికారతవైపు నడిపించేందుకు ప్రభుత్వం పి4 విధానం సంపన్న వర్గాలు నిరుపేద కుటుంబాలను దత్తత తీసుకుని ఆర్థికంగా బలోపేతం చేయడమే దీని ప్రధాని ఉద్దేశ్యమన్నారు. జిల్లా వ్యాప్తంగా 64 వేల మంది బంగారు కుటుంబాల సర్వే ద్వారా గుర్తించినట్లు తెలిపారు. నియోజకవర్గ ప్రత్యేక అధికారులు సంబంధిత శాసనస భ్యుల సమన్వయంతో మార్గదర్శులను గుర్తిస్తూ నిర్దేశిత ప్రొఫార్మాలో జాబితాను నాలుగు రోజుల్లో సమర్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో దేవర కొండ అఖిల, సిపిఓ మురళీ కృష్ణ, నియోజవర్గ ప్రత్యేక అధికారులు, గ్రామ సచివాలయ సంక్షేమ డిజిటల్ సహాయకులు పాల్గొన్నారు.

# ఐటీడిఏ గ్రీవెన్స్‌లో సమస్యలపై వినతులు



రంపచోడవరం, మేజర్‌న్యూస్ : రంపచోడవరం ఐటిడిఏ కార్యాలయంలో సోమవారం వివిధ శాఖల అధికారులతో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (గ్రీవెన్స్) కార్యక్రమాన్ని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం, ఐటీడీఏ ఏపిఓ జనరల్ డి.ఎన్.వి.రమణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి సింహాచలం మాట్లాడుతూ ఈవారం వివిధ సమస్యలపై 83 దరఖాస్తులు రావడం జరిగిందని తెలిపారు. వినతులు పూర్తిస్థాయిలో పరిశీలించి సమస్యలు పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను పివో ఆదేశించారు. రంపచోడవరం మండలం పెద్ద గెద్దాడ సమీపంలోని నిమ్మల కాలువ సాగునీరు వస్తే సుమారు 400 ఎకరాలకు సాగునీరు అందుతుందని, ప్రస్తుతం పూడికతీత చేయక గిరిజన రైతులు ఇబ్బంది పడుతున్నామని వెంటనే పూడికి తీత పనులు చేయించి గిరిజన రైతులకు సాగునీరు అందించాలని కడబాల ఈశ్వరరావు, ముర్ల గంగిరెడ్డి, కోడి రవిబాబు, గంగరాజు వినతిపత్రం అందజేశారు. రంపచోడవరం మండలం నల్లగొండ గ్రామంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలకు సంబంధించిన ప్రహరీ గోడ పడిపోతుందని, వెంటనే ప్రహరీ గోడ నిర్మించాలని బి.వెలమలకోట పంచాయతీ సర్పంచ్ వంతల అచ్చాయమ్మ వినతిపత్రం సమర్పించారు. మారేడుమిల్లి మండలం పుల్లంగి పంచాయతీలోని అడ్డరి వలస గ్రామం నుండి పుల్లంగి గ్రామం వరకు రోడ్డు మంజూరై పనులు ప్రారంభించడం జరిగిందని, ఈ రోడ్డు పనులు మధ్యలో ఆపేయడం జరిగిందని వెంటనే రోడ్డు పనులు ప్రారంభించి రోడ్డు పూర్తిచేయాలని పుల్లంగి పంచాయతీ సర్పంచ్ వి.జార్జిబాబు దరఖాస్తు సమర్పించారు. తనకు 60 సంవత్సరాలు దాటాయని భర్త లేదని వితంతు పింఛను మంజూరు చేయాలని గంగవరం మండలం నెల్లిపూడి గ్రామానికి చెందిన సబ్బవరపు పరంజ్యోతి దరఖాస్తు సమర్పించారు. పోలవరం ప్రాజెక్టు ముంపునకు గురైన మడిపల్లి గ్రామంలోని 18 సంవత్సరాల ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ మంజూరు చేయాలని రామకృష్ణ వేణి దరఖాస్తు సమర్పించారు. వై. రామవరం మండలం దబ్బ మామిడి గ్రామంలో గిరిజన సంక్షేమ శాఖ ప్రాథమిక పాఠశాలను తీసివేయుచున్నారని మా గ్రామంలో 25 మంది స్కూల్ కెళ్లే బాలబాలికలు చదువుకుంటున్నారని మా గ్రామంలోని స్కూలు కొనసాగించాలని తుర్రి చిన్న బాబు, దబ్బా ఎర్రయ్య, తుర్రి అప్పారావు దరఖాస్తు సమర్పించారు.

ఈ కార్యక్రమంలో రంపచోడవరం గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రుక్మాండయ్య, పశుసంవర్ధక డిప్యూటీ డైరెక్టర్ షరీఫ్, డిఎల్‌డిఓ కె.కోటేశ్వరరావు, అడిషనల్ డిఎంహెచ్ఓ జి.శిరీష, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు ఐ.శ్రీనివాసరావు, రవి కుమార్, వెలుగు ఏపిడి దేగలయ్య, పిపిఓ ఎల్.రాంబాబు, సబ్ కలెక్టర్ కార్యాలయం పరిపాలనా అధికారిణి ఎం.సావిత్రి. తాసిల్దార్ బాలాజీ, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు పి.వెంకటరమణ చైతన్య, మల్లికార్జునరావు, సుబ్బారావు, డిప్యూటీ సర్వే ఆఫ్ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్, డిప్యూటీ తాసిల్దారులు శ్రీధర్, రవీంద్రబాబు, త్రిమూర్తులు, సూపరిండెంట్ బి.కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మందకృష్ణ జన్మదిన వేడుకలు



ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని మెర్లపాలెం గ్రామంలో సోమవారం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నాయకుడు మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ నాయకుడు కొమ్మర రాఘవ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మెర్ల రాము పాల్గొన్నారు. ముందుగా బాబు జగజీవన్ కాంస్య విగ్రహానికి ఎమ్మార్పీఎస్ నాయకులు, కూటమి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకల్లో భాగంగా కేకును కట్ చేసి పలువురుకి పంచడంతో పాటు పెన్నులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కూటమి నాయకులు మెర్ల లక్ష్మీపతి, మల్లవరపు నాగరాజు, ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా కళా వెంకట్రావు 125వ జయంతి వేడుకలు



### – ముఖ్య అతిథిగా హాజరైన చిర్ల జగ్గిరెడ్డి

రావులపాలెం, మేజర్ న్యూస్ : ప్రముఖ స్వతంత్ర సమరయోధుడు ఉమ్మడి మద్రాస్ రాష్ట్ర మాజీ రెవెన్యూ శాఖ మంత్రి స్వర్గీయ కళా వెంకట్రావు 125వ జయంతి వేడుకలను వారి కుటుంబ సభ్యులు రావులపాలెం కళా వెంకట్రావు సెంటర్లో సోమవారం ఘనంగా నిర్వహించారు. రావులపాలెం జాతీయ రహదారి సమీపంలో గల కళా వెంకట్రావు కాంస్య విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించి గజమాలతో అలంకరించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కళా వెంకట్రావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాజీ మంత్రి కళా వెంకట్రావు జయంతి వేడుకల్లో వారి కుటుంబ సభ్యులు మనవళ్ళు, మునిమనవళ్ళు కూడా పాల్గొనడం చాలా అభినందనీయమని అన్నారు వారి మునిమనవడు కళా వెంకట్రావును దుస్సాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా జగ్గిరెడ్డి మాట్లాడుతూ కళా వెంకట్రావు కోనసీమ, రావులపాలెం ప్రాంత అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని, నేడు కోనసీమ ముఖద్వారంగా ఖ్యాతిగాంచిన రావులపాలెం మీదుగా జాతీయ రహదారి వెళ్లడానికి అప్పటి ఉమ్మడి మద్రాస్ ప్రభుత్వ పెద్దలతో సంప్రదించి ఎనలేని కృషి చేశారని, ఆయన ముందుచూపు వల్లే కోనసీమ ప్రాంతం ఇంత అభివృద్ధి చెందిందని ఆయన అన్నారు. నాడు రావులపాలెం సెంటర్లో జాతీయ రహదారిపై స్వర్గీయ కళా వెంకట్రావు విగ్రహం ఏర్పాటు చేయడానికి తన తండ్రి, మాజీ ఎమ్మెల్యే చిర్ల సోమ సుందర్ రెడ్డి ఢిల్లీ వెళ్లి అనుమతులు సాధించి విగ్రహాన్ని ఏర్పాటు చేశారని ఆయన అన్నారు. సందర్భంగా కళా వెంకట్రావు ముని మనవడు కళా వెంకట్రావు మాట్లాడుతూ తమ తాతగారు కోనసీమ ప్రాంత అభివృద్ధి ప్రదాతగా పేరు ప్రఖ్యాతులు గడించడం తనకు కుటుంబ సభ్యులకు ఎంతో గర్వంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రావులపాలెం జడ్పీటీసి కుడిపూడి శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ గొలుగూరి మునిరెడ్డి, సీనియర్ లాయర్ వేణు, సఖినేటివాకుల రాజు, వెలగల సత్తిరెడ్డి, కొట్టు సత్యనారాయణ, బొక్క శ్రీనివాస్ పాల్గొన్నారు.

## కూటమి పాలనలో అందరికి సుపరిపాలన

### – మండల టీడీపీ అధ్యక్షులు బాబు



ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ : టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి పాలనతో రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి సుపరిపాలన అందుతుందని మండల టీడీపీ అధ్యక్షుడు కూసం పూడి రామకృష్ణంరాజు బాబు అన్నారు. సుపరిపాలన– తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా సోమవారం బొబ్బర్లంక గ్రామంలో ఇంటి ఇంటికి వెళ్ళి ప్రభుత్వ పరంగా అందుతున్న సంక్షేమ ఫలాలు గురించి వివరించడంతో పాటు కూటమి ప్రభుత్వ పాలనపై ప్రజాభిప్రాయం తెలుసుకుని వారు తెలిపిన సమాచారాన్ని మై టీడీపీ యాప్‌లో నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ నరాల శెట్టి వెంకన్న, గ్రామ పార్టీ అధ్యక్షులు జల్లి రాజుకుమార్, గ్రామ పంచాయతీ దాసరి గణేష్, బూత్–1కన్వీనర్ ఎన్.వెంకట సత్యనారాయణ, బూత్–2 కన్వీనర్ చల్లపూడి నాగేష్, మండల ఐటీడీపీ ప్రధాన కార్యదర్శి పరమటిమధు,కుమార్‌నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళల చేతిలో పాశుపత అస్త్రం శక్తి యాప్





కిర్లంపూడి,మేజర్‌న్యూస్ : శక్తి యాప్ మహిళల చేతిలో పాశుపత అస్త్రం అని జగ్గంపేట సీఐ వైఆర్కె శ్రీనివాస్ అన్నారు. సోమవారం మండలంలోని తామరాడ ప్రభుత్వ జూనియర్ కళాశాల హైస్కూల్లో కిర్లంపూడి ఎస్ఐ జి.సతీష్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు జగ్గంపేట సీఐ వైఆర్కె శ్రీనివాస్ హాజరై మాట్లాడారు. శక్తి వల్ల కలిగే ప్రయోజనాలు, యాంటీ ర్యాగింగ్ యాక్ట్, ఉమెన్ ఎంపవ ర్మెంట్, పోక్సో యాక్ట్, గుడ్ టచ్ బ్యాడ్ టచ్పై అవగాహన కల్పించారు. అనంతరం విద్యాసంస్థలకు వంద మీటర్ల లోపు దూరంలో ఉన్న షాపుల్లో సిగరెట్లు, పొగాకు ఉత్పత్తులను అమ్మకూడాదని తెలిపి దగ్గరలో ఉన్న షాపులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం ఎల్.కృష్ణ, ఉపాధ్యాయులు పి.సత్యప్రసాద్, బి.మాకరాజు, బి.లక్ష్మీనారాయణ, వై.శ్రీనివాస్, బి.ఉమాశ్రీదేవి, ఎన్విటి సుందరి, గురుశ్రీ, బుజ్జ పాల్గొన్నారు.

## గోదావరి వరదల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### – సమీక్ష సమావేశం నిర్వహించిన అధికారులు



ఆత్రేయపురం, మేజర్‌న్యూస్ : ఆత్రేయపురంలోని గ్రామాల్లో గోదావరి వరద పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీవో బీ.కే.ఎస్.ఎస్. వెంకట్ రామన్, తాసిల్దార్ టి.రాజేశ్వరరావు లు అన్నారు. సోమవారం వరదలపై మండల స్థాయి సమీక్ష సమావేశం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. వర్షాకాలంలో మండలంలో ఏ విధమైన అత్యవసర పరిస్థితులు ఎదురైనప్పటికీ, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు అన్ని శాఖలు సమన్వయంతో ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని, నీటి మట్టం పెరిగే ప్రాంతాలను గుర్తించి, అవసరమైతే ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించే ఏర్పాట్లు చేయాలని సూచించారు. అత్యవసర సహాయ కేంద్రాల ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందించాలని, తాగునీరు, విద్యుత్, వైద్య సదుపాయాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. రెవెన్యూ, పంచాయతీరాజ్, పౌర సరఫరా, వైద్య ఆరోగ్య శాఖలు తాత్కాలిక పునరావాస కేంద్రాల ఏర్పాటుపై చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. నదులు, వాగులు, చెరువుల పరిస్థితిపై గ్రామ స్థాయిలో నిత్య సమీక్షలు నిర్వహించాలని సూచించారు. అవసరమైన యంత్రాలు, వాహనాలు సిద్ధంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# అమరావతిలో 500 పడకల ఈఎస్ఐ ఆసుపత్రి, మెడికల్ కళాశాలకు ప్రతిపాదనలు



-రాజమండ్రి ఈఎస్ఐ హాస్పిటల్ ఆకస్మిక తనిఖీ చేసిన మంత్రి సుభాష్

-విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే చర్యలు తప్పవు

-రోగులతో మాట్లాడి వైద్య సేవలపై ఆరా

**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ రాజమండ్రిలోని ఈఎస్ఐ హాస్పిటల్ ను సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రికి వార్డుల్లో చికిత్స పొందుతున్న రోగుల దగ్గరకి నేరుగా వెళ్లి అక్కడ అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. వైద్యులు బాగా సేవలు అందిస్తున్నారా.. ఆసుపత్రిలో పారిశుధ్య నిర్వహణ బాగుందా..ఏమైనా సమస్య ఉన్నాయా అంటూ ప్రశ్నలు సంధించారు. తర్వాత ఈఎస్ఐ ఆసుపత్రి ఇన్చార్జి సూపరింటెండెంట్ డాక్టర్ సుభాకర్ తో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గతంలో ఇదే ఆసుపత్రిని మంత్రి సుభాష్ ఆకస్మిక తనిఖీ చేసి విధుల్లో నిర్లక్ష్యం వహిస్తున్న వైద్యులను సిబ్బందిని 9 మందిని విధుల నుంచి మంత్రి సస్పెండ్ చేసిన సంగతి తెలిసిందే. నాటి నుంచి ఆస్పత్రి నిర్వహణ గాడిలో పడడంతో పాటు వైద్యులు కూడా సక్రమంగా విధులు నిర్వహిస్తున్నట్టు మంత్రి సుభాష్ ఆకస్మిక తనిఖీల్లో నిర్ధారించారు. రోగులకు అందుతున్న వైద్య సేవలపై సంతృప్తి వ్యక్తం చేశారు. సిబ్బంది విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించబోమని, తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు. అనంతరం మంత్రి సుభాష్ మీడియాతో మాట్లాడుతూ ఈఎస్ఐ ఆసుపత్రుల బలోపేతానికి కృషి చేస్తున్నామని ఇందులో భాగంగా అమరావతిలో 500 పడకల ఆసుపత్రి నిర్మాణంతో పాటు మెడికల్ కళాశాల స్థాపనకు ప్రతిపాదనలు చేశామని, దీనికి సంబంధించి సి ఆర్ డి ఏ 25 ఎకరాల స్థలం గుర్తించిందన్నారు. అలాగే తిరుపతిలోని యాభై పడకల ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా అప్ గ్రేడ్ చేశామన్నారు. వీటిలో 191 పోస్టులు కు గాను 97 రెగ్యులర్, 94 అవుట్సోర్సింగ్ విధానంలో మంజూరయ్యాయి అన్నారు. అలాగే ఈ ఎస్ ఐ హాస్పిటల్ నిర్మాణం కోసం గుంటూరు, శ్రీ సిటీ, కర్నూలు,పెనుకొండ సహ కొత్త ఈఎస్ఐ ఆసుపత్రుల నిర్మాణం కోసం భూములు గుర్తించామన్నారు. అనంతపురం, అచ్యుతాపురం, నెల్లూరు, శ్రీకాకుళంలో ప్రధానమంత్రి చేతుల మీదుగా ఇటీవల 30 పడకల ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేశామన్నారు. 30 కొత్త ఈఎస్ఐ డిస్పెన్సరీల ఏర్పాటుకు ప్రతిపాదనలు చేశామని..అనుమతులు కోసం వేచి చూస్తున్నామన్నారు. ఆసుపత్రుల్లో వివిధ కేటగిరీలో ఖాళీగా ఉన్న 855 పోస్టులను రెగ్యులర్, కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ విధానాల్లో భర్తీ చేసేందుకు కృషి చేస్తున్నామని మంత్రి వెల్లడించారు. ఇప్పటికే కాంట్రాక్టు పద్ధతిన 28 సివిల్ అసిస్టెంట్ సర్జన్ పోస్టులు భర్తీ చేసామన్నారు. ఏడాది కాలంలోనే ఈ ఎస్ఐ ఆసుపత్రులలో మెరుగైన వైద్య ప్రమాణాలు అందించా మన్నారు. ఏడాదిలో 15,74732 అవుట్ పేషెంట్లకు, బెడ్ ఆక్యూపెన్సీ 26,283, రక్త పరీక్షలు 87, 600, శస్త్ర చికిత్సలు 3828, స్టెరిలైజేషన్ 1099, ఆరోగ్య శిబిరాలు 121, హెచ్ఐవి అవగాహన సదస్సులు నిర్వహించి మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. మంత్రి సుభాష్ వెంట రాజమండ్రి ఈఎస్ఐ హాస్పిటల్ ఇన్చార్జి సూపరింటెండెంట్ డాక్టర్ సుభాకర్, డాక్టర్ హసన్, అఖిల్, అంబికా, తనూజ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారంలో అర్జీదారుల సంతృప్తి ముఖ్యం



-అడిషినల్ కమిషనర్ పి.వి.రామలింగేశ్వర్

-పీజీఆర్ఎస్ ద్వారా 20 అర్జీలు స్వీకరణ

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : పీజీఆర్ఎస్‌లో అందిన ప్రతి అర్జీపై క్రియాత్మకంగా స్పందించి.. ప్రభుత్వ పనితీరు పట్ల అర్జీదారులలో నమ్మకాన్ని పెంపొందించాలని అడిషినల్ కమిషనర్ పి.వి.రామలింగేశ్వర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికను సోమవారం నిర్వహించగా.. మొత్తం 20 అర్జీలు వచ్చాయి. వీటిలో ఇంజనీరింగ్ కి సంబంధించి 7, రెవెన్యూకి సంబంధించి 7, టౌన్ ప్లానింగ్ కి సంబంధించి 2, పబ్లిక్ హెల్త్ కి సంబంధించి 2, మెప్మాకు సంబంధించి ఒకటి, టిడ్కోకు సంబంధించి ఒకటి ఉన్నాయి. ప్రతి అర్జీని నాణ్యతతో అర్జీదారుల సంతృప్తి కొలమానంగా పరిష్కార మార్గాలు చూపాలని అదనపు కమిషనర్ అన్నారు. గడువు దాటడానికి ఆస్కారం లేకుండా సకాలంలోనే అర్జీలను పరిష్కరించవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు.

ఒకసారి అందిన అర్జీ మరలా పునరావృతం కాకుండా అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు.కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ ఎస్.వెంకట రమణ, సెక్రటరీ జి.శైలజావల్లి, ఎస్ఈ (ఇంజనీరింగ్) ఎం.సీహెచ్.కోటేశ్వరరావు, మేనేజర్ ఎండి అబ్దుల్ మాలిక్, ఎంహెచ్ఓ వినూత్న, అన్ని విభాగాల హెచ్ఓడీలు, అధికారులు పాల్గొన్నారు.

# మెగా పేరెంట్ మీటింగ్‌ను విజయవంతం చేయండి




-పిఠాపురం మండల ప్రత్యేక అధికారి ఎం.సునీల్ కుమార్

**పిఠాపురం, మేజర్ న్యూస్ :** ఈనెల 10వ తేదీన జరగబోయే మెగా పేరెంట్ టీచర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిఠాపురం మండల ప్రత్యేక అధికారి ఎం. సునీల్ కుమార్ కోరారు. పిఠాపురం మండల ప్రధానోపాధ్యాయులతో ఎం ఆర్ సి లో సమావేశం ఏర్పాటు చేశారు. పిఠాపురం మండలంలో అన్ని పాఠశాలలో మెగా పేరెంట్ మీటింగ్ పూర్తిగా విజయవంతం అగుటకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, అదేవిధంగా ప్రతి పాఠశాలలో ప్రతిరోజు మెనూ ప్రకారంగా పరిశుభ్రమైన వాతావరణంలో ఎండిఎంలో హైజెనిక్ ఫుడ్ ఉండే విధంగా తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ప్రధానోపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పిఠాపురం మండల ఎంఈఓలు జి.శ్యాంబాబు, కేటీ నారాయణదాసు, ఎంపీడీవో బి. చిన్నారావు మరియు వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు హాజరయ్యారు.

# మధ్యంతరంగా ఆగిపోయిన రహదారులను తక్షణమే పూర్తి చేయాలి

-ఎంపీడీవో ఆఫీస్ ఎదుట గిరిజనుల ధర్నా

-అధికారులు కచ్చితమైన హామీ ఇచ్చేవరకు వెళ్ళేదిలేదు

-గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామారావు



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** మండలంలో మధ్యంతరం ఆగిపోయిన రహదారులను తక్షణమే పూర్తి చేయాలని గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు, గిరిజన సంఘం రాజవొమ్మంగి మండల అధ్యక్ష, కార్యదర్శులు కుంజం జగన్నాథం, కోండ్ల సూరిబాబు ఆధ్వర్యంలో గిరిజన గ్రామాలకు పూర్తి స్థాయిలో రహదార్ల నిర్మాణపనులు చేపట్టాలని డిమాండ్ చేస్తూ స్థానిక ఎంపీడీఓ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం చేపట్టారు.

సంబంధిత అధికారులు ఖచ్చితమైన హామీ ఇచ్చేవరకు కదిలేది లేదంటూ బైఠాయించారు.స్థానిక ఎంపీడీవో లోకుల యాదగిరి శ్వరరావు ఉన్నతాధికారులతో ఫోన్లో మాట్లాడగా గిరిజన సంక్షేమ శాఖ ఈఈలు, డీఈఈ వచ్చి హామీ ఇస్తారని చెప్పడంతో అప్పటివరకు ఇక్కడే ఉంటామని గిరిజనులు తేల్చి చెప్పారు. ఆర్ అండ్ బి రోడ్డు నుండి డి మల్లవరం, కిమ్ములగడ్డ నుండి కొత్త వీధి,రాజవొమ్మంగి నుండి బొరుగు పెల్లి, లోదొడ్డు నుండి పొకవెల్లి, జడ్డంగు నుండి వనక రాయి, జడ్డంగి నుండి జమ్మిసావుడా వయా సింగంపల్లి, కేంద్ర కాలనీ నుండి ముంజవరపాడు గ్రామాలకు రోడ్లు తక్షణమే పూర్తి చేయాలని వినతి పత్రాన్ని ఎంపీడీవో కి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సుంద్రు లోవ కుమారి, కనిగిరి దుర్గాప్రసాద్,సింగిరెడ్డి అచ్చారావు, తాటిటూరి శ్రీనివాస్, బాబురావు, సత్యనారాయణతదితరులు ఉన్నారు.

# అర్జీదారుల సమస్యల పట్ల సత్వరమే స్పందించాలి



**అమలాపురం, మేజర్ న్యూస్ :** అర్జీదారుల సమస్యల పట్ల సత్వరమే స్పందించి తగు పరిష్కార మార్గాలు నూటికి నూరు శాతం సంతృప్తికరంగా అందించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిషాంతి అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ నందు నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో సుమారుగా 290 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అర్జీదారులు తమ సమస్యలను ప్రభుత్వ సంబంధిత అధికారులకు తెలియజేసి వాటికి పరిష్కారం పొందడానికి ఉపయోగపడే వేదికను సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. గడువు దాటిన అర్జీలు లేకుండా ఒకసారి సమర్పించిన అర్జీ మరల పునరావృతం కాకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆమె స్పష్టం చేశారు. ఫిర్యాదులను ఆన్‌లైన్లో యాప్‌ల ద్వారా ఫిర్యాదులు దాఖలు చేసే సౌకర్యం ఉందన్నారు. ఈ వేదికల ద్వారా ప్రజలు స్థానిక సమస్యలు, ప్రభుత్వ సేవలకు సంబంధించిన ఇబ్బందులు, అవినీతి, పౌర సరఫరాలు, భూ వివాదాలు, విద్యుత్ సమస్యలు, రోడ్లు, నీటి సరఫరా మొదలైన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కార మార్గాలు పొందాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ సేవలు అందిస్తున్న తీరును అర్జీదారులను ఎప్పటిక ప్పుడు ఐవిఆర్ఎస్ ద్వారా సంతృప్తి స్థాయిలను సేకరిస్తోందని కావున ప్రతి అర్జీని నూటికి నూరు శాతం అర్జీదారుడు సంతృప్తి లక్ష్యంగా పరిష్కరించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. విద్యుత్తు సమస్యలు, రోడ్లు, నెట్ సంఫరా మొదలైన అనేక రకాల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం పొందవచ్చునన్నారు. సమస్యలను పరిష్కరించుకోవడానికి ప్రభుత్వం అందించే ఒక మార్గమన్నారు. తమ ఫిర్యాదు స్థితిని ఆన్‌లైన్‌లో లేదా1100 కాల్ సెంటర్ ద్వారా తెలుసుకోవచ్చునన్నారు. ఈ వ్యవస్థ ప్రభుత్వ అధికారులు ప్రజల సమస్యలను సకాలంలో పరిష్కరించడానికి మరియు మరింత జవాబుదారీతనంతో పనిచేయడానికి వీలు కలుగుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో డిఆర్ఓ రాజకుమారి, డ్వామా పిడి ఎస్.మధుసూదన్, డిసిహెచ్ ఎస్.కార్తీక్, డీఎం హెచ్వో ఎం.దుర్గారావు దొర, డిఎఫ్ఓ ఎం.వి.ప్రసాద రావు, ఎస్ డి సి ఈ కృష్ణమూర్తి డిఎల్‌డివో రాజేశ్వరరావు, డీఎస్ఓ ఏ.ఉదయభాస్కర్, డిపిఓ శాంత లక్ష్మి, జిల్లా వ్యవసాయ అధికారి బోసు బాబు, జిల్లాస్థాయి అధికారులు వికాస జిల్లా మేనేజర్ జి.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇది సుపరిపాలన మాత్రమే కాదు...సూపర్ పాలన

– ఎమ్మెల్యే మిరియాల శిరీషా దేవి



ఎటపాక, మేజర్ న్యూస్ : ఇది సూపరిపాలన మాత్రమే కాదు సూపర్ పాలన అని రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి అన్నారు. సూపరిపాలనలో తొలి అడుగు అనే కార్యక్రమంలో భాగంగా అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలంలో సోమవారం రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి పర్యటించారు. ముందుగా ఎటపాక గ్రామంలో అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి మువ్వా శ్రీనివాస్, సూపరిపాలనలో తొలి అడుగు అనే కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రజల సమస్యలను అడిగి తెలుసుకొన్నారు. కూటమి ప్రభుత్వం మీకు అండగా ఉంటుంది అని ఆమె భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో అభివృద్ధి, సంక్షేమం దిశగా రాష్ట్రం ముందుకు సాగుతోందని రంపచోడవరం ఎమ్మెల్యే శిరీషా దేవి అన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చి ప్రజలకు చేరువైంది అని, సూపర్ సిక్స్ పథకాలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నారు. రాజకీయ కక్షలు, వేధింపులు, కేసులు లేకుండా సుపరిపాలనతో ప్రజలు ఊపిరి పీల్చుకుంటున్నారు. వైసీపీ పాలనలో ప్రభుత్వంపై విమర్శలు చేస్తే ఏ కేసు పెడతారో, ఎప్పుడు అరెస్ట్ చేస్తారో అనే భయం అందరినీ వెంటాడింది అని, ఇప్పుడు అంతా పారదర్శకం అని, కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాదైన సందర్భంగా కూటమి ప్రభుత్వ పనితీరును ప్రజల్లోకి తీసుకువెళ్లడానికి తెలుగుదేశం పార్టీ ఇంటింటా కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని ఎమ్మెల్యే శిరీషా అన్నారు. అనంతరం అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి మువ్వా శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి దిశగా సాగుతుంది అని, అభివృద్ధి, సంక్షేమమం కూటమి ప్రభుత్వనికి రెండు కళ్ళు లాంటివి అని, ప్రతి గ్రామానికి మంచి పాలనా, ప్రతి ఇంటికి సంక్షేమమం తీసుకెళ్లాలి అనేదే, కూటమి ప్రభుత్వం లక్ష్యం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ యంపిపి దొంతు మంగేశ్వరరావు, గోమ్ము కొత్తగూడెం యంపిటీసి పాయం దేవి, మాజీ వైస్ యంపిపి రావి మాధవరావు, మాజీ యంపిటీసీ సూర్యనారాయణ చౌదరి, టీడీపీ నాయకులు సంద్ర రఘు, సోసైటీ చైర్మన్ మాచినేని రాజేష్, టీడీపీ సీనియర్ పెనుబల్లి సాయి బాబు, టీడీపీ నాయకులు బుద్దా వెంకన్న, మాజీ జెడ్పిటీసీ గోడేటి రవి కుమార్, ఎటపాక సర్పంచ్ కారం వెంకటేశ్వర్లు, టీడీపీ నాయకులు పసుపు లేటి రాంబాబు, అనుగోజ్ మురళి, మువ్వా రాము, పెద్దినేని వెంకటేశ్వర్లు, కోడె కాంతారావు, తుర్రం సూర్యం, గోసుల వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.



## ప్రత్యేక అలంకరణలో

# శ్రీ మరిడమ్మ అమ్మవారు

పెద్దాపురం,మేజర్న్యూస్ : పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారు ఆషాఢ మాస జాతర మహోత్సవాలు సందర్భంగా దేవస్థాన అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మీ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. దీనిలో భాగంగా సోమవారం శ్రీ మరిడమ్మ అమ్మవారిని వేదపండితులు, ఆసాదులు ప్రత్యేకంగా అలంకరించారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు అసిస్టెంట్ కమీషనర్ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన సిబ్బంది కె.వెంకటరమణ, క్రాంతీవీర్, వరహాలు, గౌరి, తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో ప్రజలంతా సుబిక్షం



– మిరియాల శిరీష దేవి

**ఎటపాక, మేజర్ న్యూస్** : కూటమి ప్రభుత్వంలో ప్రజలంతా సుబిక్షం అని రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి అన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండల పరిధిలోని పలు గ్రామాలలో రంపచోడవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ శాసనసభ్యురాలు మిరియాల శిరీష దేవి భాస్కర్లు సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాలలో సోమవారం పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా ఎటపాక మండల కేంద్రంలో ఉన్నటువంటి ప్రజలతో మమేకమై ఇంటింటికి తిరుగుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేసే విధానాన్ని ప్రతి ఇంటికి తిరిగి అడిగి తెలుసుకుంటున్నారు. ఇందులో భాగంగా ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు నియోజకవర్గ పరిధిలోని ఉన్నటువంటి మంత్రులు,ఎమ్మెల్యేలు, నాయకులు, కార్యకర్తలతో గ్రామాలలోకి వెళ్లి ఏడాది పాలనలో ఏపీ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు సూపర్ సిక్స్ పథకాలు తల్లికి వందనం వంటి కార్యక్రమాల గురించి ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలకు వివరిస్తూ, అడుగు తెలుసుకోవడమే పార్టీ ఉద్దేశమని అన్నారు.ఎటపాక కార్యక్రమం అనంతరం నెల్లిపాక గ్రామంలో ఉన్నటువంటి ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మితక తనిఖీ చేసి ప్రజల యొక్క బాగోగులను అడిగి తెలుసుకున్నారు.ప్రజలకు డాక్టర్లు 24 గంటలు అందుబాటులో ఉండాలని అన్నారు. తోటపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం ప్రారంభించి, అనంతరం మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని నందమూరి తారక రామారావు విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం అక్కడ ఏర్పాటుచేసిన విగ్రహ ఆవిష్కరణ సభను ఉద్దేశించి ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి, భాస్కర్ లు మాట్లాడుతూ... తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్న తరుణంలో ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను అందజేస్తుందని అన్నారు. గ్రామాలలో ఏ ఇంటికి వెళ్లినా తల్లికి వందనం డబ్బులు వచ్చాయని, టిడిపి పాలన బాగుందని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకాలు అందించడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని, గత ప్రభుత్వానికి భిన్నంగా తెలుగుదేశం ప్రభుత్వం రూ.4,000 పెన్షన్ లబ్ధిదారులకు అందిస్తుందని హర్షం వ్యక్తం చేశారు. అదేవిధంగా నందమూరి తారక రామారావు విగ్రహ ఏర్పాటుకు స్థలాన్ని ఇచ్చిన దాతల కుటుంబాలకు కృతజ్ఞతలను తెలియజేశారు. కార్యక్రమం అనంతరం సభా వేదికపై ఉన్నటువంటి ప్రజా ప్రతినిధులకు ముఖ్య నాయకులకు దుశ్శాలువాతో సన్మానం చేసి మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు జ్ఞాపిక మెమొంటాలను అందజేశారు.

ఈ కార్యక్రమంలో ఆయుర్వేదిక్ వైద్యులు డాక్టర్ జమాల్ ఖాన్, రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి వల్లభనేని చందు, తెలుగుదేశం పార్టీ అరకు పార్లమెంటరీ కార్యదర్శి మువ్వా శ్రీను, వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు, సీనియర్ నాయకులు పాటి. చలపతి రావు, కిలారి వెంకటేశ్వరరావు, రాయి మాధవరావు, నలజాల శ్రీకాంత్, బాచినేని మల్లేశ్వరరావు, ఏలూరి వెంకన్న, నలజాల మధు, బాచినేని శ్రీకాంత్, పాటి సంపత్ కుమార్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వామపక్షాలు సమ్మె విజయవంతం కావాలని బైక్ ర్యాలీ



**ఏలేశ్వరం,మేజర్న్యూస్** : కార్మిక హక్కుల కోసం వామపక్షాలు ఈనెల 9ని తలపెట్టిన దేశవ్యాప్త సమ్మె విజయవంతం కోరుతూ సిపిఎం, సిఐటియు, ఏఐసిసిటియు ఆధ్వర్యంలో సోమవారం ఏలేశ్వరం మండలంలో బైక్ ర్యాలీ చేపట్టారు.ఈసందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి పాకలపాటి సోమరాజు మాట్లాడుతూ నాలుగు కోడ్లు రద్దు చేయాలని, కనీస వేతనం 26,000, రైతులు పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని, ఆటో అమాలి భవననిర్మాణ ట్రాన్స్ పోర్ట్ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు అనుబంధ క్వారీ లారీ ఓనర్స్ అండ్ వర్కర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు జ్యోతుల సత్తిబాబు, కార్యదర్శి గొర్ల శివ,తోటరాంబాబు,పులగం కాటమస్వామి, సిఐటియు నాయకులు పిల్లా రాంబాబు, ఏఐసీసీటియు రాష్ట్ర నాయకుడు ఏగుపాటి అర్జున్ రావు, మండల నాయకుడు గుర్రం వీరబాబు, అంగన్వాడి మండల అధ్యక్షురాలు కేసునీత, గండి వెంకట్రావు, బొడంపర్తి వీరబాబు ఉన్నారు.

# రామవరం-రాజుపాలెం రహదారి

–అడుగుకో గొయ్యి–గజానికో గుంత

–నాడు, నేడు నత్తనడకలే

–పాటంశెట్టి సూర్యచంద్ర సామాజిక ఉద్యమకారుడు





**జగ్గంపేట,మేజర్న్యూస్:** కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత మారు మూలనున్న రహదారులు సైతం అభివృద్ధి చేయడం అభినంద నీయమని,రామవరం నుండి రాజుపాలెం వరకు ఉన్న ఆర్అండ్బి రహదారి నిర్మాణం కూడా యుద్ధ ప్రాతిపదికన ప్రభుత్వం చేపట్టాలని పాటంశెట్టి సూర్యచంద్ర పాలకులను, అధికారులను కోరారు. రామవరం నుండి రాజుపాలెం వరకు 15 కిలోమీటర్ల ఆర్ అండ్ బి రహదారి నిర్మాణానికి 2022వ సంవత్సరంలో గత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం నిధులు మంజూరు చేసి శంకుస్థాపన చేసి పనులు మొదలుపెట్టినా రోడ్డు నిర్మాణం నత్త నడకన సాగిందని 20 శాతం పనులు కూడా పూర్తి చేయలేదని, కూటమి ప్రభుత్వం ద్వారా ఈ రహదారికి మోక్షం లభిస్తుందని గత సంవత్సర కాలంగా ప్రజలు ఎదురుచూస్తున్నా నేటి వరకు రహదారి నిర్మాణ పనులు మొదలు పెట్టలేదని సూర్యచంద్ర ఆరోపించారు.రెండు సంవత్సరాల క్రితం రహదారి పనులు తొందరగా చేయాలని అడుగుకోగొయ్యి, గజానికో గుంత కార్యక్రమం ద్వారా నాటి ప్రభుత్వం మీద అనేక నిరసన కార్యక్రమాలు చేశామని నేటి కూటమి ప్రభుత్వం ఈరహదారిని తొందరలో నిర్మించకపోతే సంబంధిత గ్రామప్రజలతో నిరసనలు, ఆందోళన కార్యక్రమాల ద్వారా ప్రభుత్వాన్ని మేల్కొల్పుతామని పాటంశెట్టి సూర్యచంద్ర ప్రభుత్వానికి ముందస్తుగా తెలియజేశారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 4 అర్జీలు




**పెద్దాపురం, మేజర్ న్యూస్** : సోమవారం పెద్దాపురం ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమానికి 4 అర్జీలు వచ్చినట్లు ఆర్డీఓ కె.శ్రీరమణి తెలిపారు.

ఈ అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని ఆర్డీఓ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎడిఎ ఎన్.దైవకుమార్, డిఎల్పిఓ కార్యాలయ ఏఓ మైధిలి, హెచ్డబ్లూఓలు రమేష్, అబ్బులు, హౌసింగ్ ఏఇ రవిశంకర్, డివిజన్లోని వివిధ శాఖల డివిజన్ స్థాయి అధికారులు, అర్జీదారులు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి మేనిఫెస్టో మోసంపై ప్రజలకు వివరిస్తాం ...

**-ఎమ్మెల్సీ, శాసన మండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ**
**-పిఠాపురం వైఎస్ఆర్సిపి ఇన్చార్జి వంగా గీతా విశ్వనాథ్**



**పిఠాపురం,మేజర్‌న్యూస్** : 2024 ఎన్నికల హామీలలో భాగంగా కూటమి పార్టీలు ఇచ్చిన మేనిఫెస్టో ద్వారా ప్రజలకు జరిగిన మోసంపై ప్రజల వద్దకు వెళ్లి వివరిస్తామని ఎమ్మెల్సీ శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ అన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్సిపి అధినేత జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు పిఠాపురం వైఎస్ఆర్సిపి ఇన్చార్జి మాజీ ఎంపీ వంగా గీతా విశ్వనాథ్ ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి సర్వసభ్య సమావేశం గొల్లప్రోలు సత్య కృష్ణ ఫంక్షన్ హాల్ నందు సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ... ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాల్సిన బాధ్యత అధికారపక్షమైన కూటమి ప్రభుత్వానికి ఉందని, అధికార పక్షానికి బాధ్యత లేకపోతే... ఆ బాధ్యతను గుర్తు చేసే బాధ్యత ప్రతిపక్ష వైయస్సార్ కాంగ్రెస్ పార్టీపై ఉందన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన మేనిఫెస్టోను, బాధ్యతను గుర్తు చేస్తూ మాయ మాటలు బూటకపు మాటలు దగా కోరు మాటలను ప్రజలకు వివరిస్తూ... ప్రజల తరపున పోరాడేందుకే ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. సూపర్ సిక్స్ హామీల్లో ఏ ఒక్క ఆమె సరిగా నెరవేర్చలేదని, ఏప్రిల్, మే మాసాల్లో అమలు చేస్తామన్న అన్నదాత సుఖీభవ జూన్ వెళ్లి జూలైనెల వచ్చినా ఇంకా అమలు కాలేదన్నారు. ఎన్నికల ముందు అనేక వేదికలపై... చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లోకేష్ కలిసి అనేక హామీలను ఇచ్చారని, అధికారం చేపట్టాక హామీలను తుంగలో తొక్కి ప్రజలను మభ్య పెట్టే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రతి ఒక్క నాయకుడు, కార్యకర్త కూటమి ప్రభుత్వ మేనిఫెస్టో అమలు చేసే వరకు వాళ్ళ బాధ్యతను గుర్తు చేస్తూ పోరాడాలని పిలుపునిచ్చారు.ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని, ఇచ్చిన మేనిఫెస్టోను, చెప్పిన మాటను కచ్చితంగా నెరవేర్చే వ్యక్తి వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి అని మేము గర్వంగా చెప్పగలుగుతామన్నారు.

ఈ సర్వ సభ్య సమావేశంలో... జగ్గంపేట నియోజక వర్గం వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ తోట నరసింహం, పెద్దాపురం నియోజవర్గ ఇన్చార్జ్ దవులూరు దొరబాబు, ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి ఇన్చార్జ్ ముద్రగడ గిరిబాబు, రాజనగరం నియోజవర్గ వైసిపి ఇన్చార్జ్ జక్కంపూడి రాజా, తుని వైసీపీ నేత యనమల కృష్ణుడు తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అర్జీలకు నాణ్యతతో కూడిన పరిష్కారం అందివ్వాలి



**కాకినాడ,మేజర్‌న్యూస్** : ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రతి వారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అందిన అర్జీలకు నాణ్యతతో కూడిన పరిష్కారం అందివ్వాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం (పీజీఆర్ఎస్) సోమవారం కాకినాడ కలెక్టరేట్ వివేకానంద హాలులో జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. జేసీ రాహుల్ మీనా, ట్రైనీ కలెక్టర్ మానీషబీ జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు, హౌసింగ్ పీడీ ఎన్వీవీ సత్యనారాయణ, బీసీ కార్పొరేషన్ ఈడీ ఎ.శ్రీనివాసు, సీపీవో పీ త్రినాథ్ ఇతర అధికారులతో కలిసి హాజరై, జిల్లా చుట్టుప్రక్కల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులు, అర్జీలను స్వీకరించారు. ఈ అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ వాటిపై సత్వరం సమగ్రమైన, సంతృప్తికరమైన పరిష్కారాలు అందించాలని అధికారులను ఆదేశించారు. బియ్యం కార్డు మంజూరు, కార్డులోని పేర్లు మార్పులు చేర్పులు, పింఛన్లు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, ఇళ్ల స్థలాలు, భూమి వివరాలు ఆన్ లైన్లో నమోదు, రీ సర్వే, ఆక్రమణలు తొలగింపు, డ్రైన్, కాలువల్లో పూడిక తొలగింపు, పారిశుద్ధ్యం, తల్లికి వందనం ఆన్ లైన్ సమస్యలు వంటి అంశాలకు చెందిన మొత్తం 627 అర్జీలు అందాయి.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ..ప్రతి వారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక అర్జీల పరిష్కారంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. ఆయా శాఖల్లో నమోదైన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి నాణ్యమైన పరిష్కారం అందివ్వాలన్నారు. పరిష్కరించిన దరఖాస్తులను జిల్లా అధికారి ఆడిటింగ్ చేయాలని ఆయన సూచించారు. జిల్లా స్థాయి అధికారి ఆడిట్ చేసి నివేదిక పంపించిన తర్వాత వాటిని రాష్ట్రస్థాయిలో ఆడిట్ కి పంపించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఒకే విషయంపై మరల మరల దరఖాస్తులు వచ్చే అంశాలపట్ల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి హాజరు కాలేకపోయిన అర్జీదారులు తమ అర్జీలను మీకోసం.ఏపీ.జివోవి.ఇన్ వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చునని జిల్లా కలెక్టర్ తెలిపారు. అర్జీదార్లు తమ యొక్క అర్జీల నమోదు, అర్జీల ప్రస్తుత స్థితికి సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి టోల్ ఫ్రీ నెంబర్ 1100కి నేరుగా కాల్ చేయవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు.కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు కలెక్టరేట్ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలు నిర్మూలన ప్రతీ ఒక్కరి బాధ్యత



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్** : బాల్య వివాహాలు నిర్మూలించాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని, ఎంపిడిఓ డి.శ్రీలలిత అన్నారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశపు హాలు నందు జిల్లా స్త్రీ మరియు శిశు అభివృద్ధి సంస్థ పెద్దాపురం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిణి జి.ఉష అధ్యక్షతన వార్డు స్థాయి బాలల సంక్షేమ మరియు పరిరక్షణ కమిటి అధికారులకు మండల స్థాయిలో బాలల పరిరక్షణ, బాలల చట్టాలపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపిడిఓ డి.శ్రీలలిత పాల్గొని తెలుపుతూ బాల్య వివాహాలు సామాజిక రుగ్మత అని, బాల్య వివాహాల నిర్మూలన గురించి విస్తృతంగా ప్రచారాలు నిర్వహించాలన్నారు. సిడిపిఓ జి.ఉష మాట్లాడుతూ ఎవరైనా బాల్య వివాహాలు నిర్వహిస్తే, వారిపై కఠిన చర్యలతో పాటు, ప్రభుత్వం నుండి పొందే అన్ని పథకాలు రద్దు చేయబడతాయని ఆమె తెలిపారు. దీనిపై సచివాలయాల వార్డు అడ్మిన్ సెక్రటరీలు, పూర్తి అవగాహనతో అప్రమత్తంగా ఉండాలని, ఎక్కడైనా బాల్య వివాహాలు జరిగినట్లు సమాచారం తెలిస్తే చైల్డ్ హెల్ప్‌లైన్ 1098కి సమాచారం ఇవ్వాలన్నారు. జిల్లాబాలల పరిరక్షణాధికారి సిహెచ్.వెంకట్రావు మాట్లాడుతూ బాల్యవివాహాలు చట్టరీత్యా నేరమని, అలా చేసినవారు శిక్షార్హులని, బాల్య వివాహాల చట్టంపై వివరించారు. కాండ్రకోట పిహెచ్‌సి వైద్యులు డా.చంద్రకిరణ్‌బాబు బాల్య వివాహాల వల్ల జరిగే నష్టాలను వివరించారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ హెల్ప్‌లైన్ కోఆర్డినేటర్ బి.శ్రీనివాసరావు ఫోక్సో చట్టం గురించి తెలియజేశారు. కె.శ్రీనివాస్, జె.విజయ, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు చంద్రకళ, మంగ, ఉమాదేవి, పంచాయతీ సెక్రటరీలు, వీఆర్వోలు, ఎఎన్ఎంలు, వార్డు మహిళా సంరక్షణ కార్యదర్శులు, వార్డు అడ్మిన్ సెక్రటరీలు, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ సిబ్బంది, విఓఏలు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే పిజిఆర్ఎస్ లక్ష్యం

**-పాడా పీడి ఏ.చైత్రవర్షిణి**



**పిఠాపురం, మేజర్ న్యూస్** : పిఠాపురం ఏరియా డవల ప్మెంట్ అథారిటీ (పాడా) కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో పాడా పీడీ ఏ.చైత్ర వర్షిణి పాల్గొని... పిఠాపురం పరిసర ప్రాంతాల ప్రజలు నుంచి వివిధ అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా పాడా పీడీ ఏ.చైత్ర వర్షిణి మాట్లాడుతూ... పీజీఆర్ఎస్ కార్యక్రమంలో వివిధ అంశాలపై 46 అర్జీలు అందాయన్నారు. రెవెన్యూ -10, మునిసిపాలిటీ-17, పిఆర్ - 6, ఇతరములు -13 వచ్చాయని తెలిపారు. ఈ అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారానికి కృషి చేయాలని ఆమె అధికారులను ఆదేశించారు. అర్జీదార్లు వారి యొక్క అర్జీల నమోదు మరియు నమోదైన అర్జీల గురించి వాటి యొక్క స్థితిదానికి సంబంధించి సమాచారం తెలుసుకోవలసినప్పుడు 1100 (డబల్ వన్ డబల్ జీరో)కి నేరుగా కాల్ చేయవచ్చని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పిఠాపురం మునిసిపల్ కమిషనర్, పిఠాపురం మరియు కొత్తపల్లి తహసీల్దార్లు, మూడు మండలాల ఏం పి డి వో లు తదితరులు పాల్గొన్నారు.

## కాండ్రేగుల గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం




**జగ్గంపేట, మేజర్ న్యూస్** : కాండ్రేగుల గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం గ్రామ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్తకొండ బాబు, క్లస్టర్ ఇంచార్జ్ బస్వా చినబాబు ముఖ్యఅతిథిగా పాల్గొని కూటమి ప్రభుత్వం ఏడాది సుపరిపాలనదిగ్విజయంగా పూర్తి చేసుకున్న సందర్భంలో ప్రతి ఒక్కరూ సంతోషం వ్యక్తం చేస్తున్నారని, సంక్షేమం, అభివృద్ధి దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం ప్రయాణిస్తుందని తెలిపారు. జగ్గంపేట నియోజకవర్గం కోట్లాది రూపాయలతో జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ నాయకత్వంలో అభివృద్ధి చేస్తున్నారని ప్రతిక్షణం ప్రజల సంక్షేమం కోసం జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతన్ నవీన్ కృషి చేస్తున్నారని కొత్త కొండబాబు అన్నారు. అనంతరం ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేసి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు... ఈ కార్యక్రమంలో కాండ్రేగుల మాజీ ఎంపీటీసీ సభ్యులు రామిశెట్టి చందర్రావు, యల్లపు దొరబాబు, రామిశెట్టి పాపారావు, లింగం విష్ణు టీడీపీ కూటమి నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

## మై టిడిపి యాప్‌పై అవగాహన కార్యక్రమం

**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్** : మండల కేంద్రమైన రాజవొమ్మంగిలో మై టిడిపి యాప్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సోమవారం రంపచోడవరం నియోజకవర్గ ఎంఎల్ఏ మిరియాల శిరీష దేవి భాస్కర్ ఆదేశాల మేరకు సుపరిపాలనలో తొలిఅడుగు అనే కార్యక్రమం పైమండలం లో ఉన్న యూనిట్ ఇంచార్జి లకు, బూత్ ఇంచార్జి లకు కో ఇంచార్జి లకు, కె ఎస్ ఎస్ లకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అరకు పార్లమెంట్ కో ఆర్డినేటర్ తోకల సత్తిబాబువిచ్చేసి ప్రతి బూత్ ఇంచార్జి మై టిడిపి యాప్ ద్వారా ఎలా చేయాలి,అదే విధంగా ప్రభుత్వం గత ఏడాది కాలంలో చేసిన సంక్షేమ పథకాలు ,అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు వివరించి డోర్ టు డోర్ విజిట్ చేసి అప్లోడ్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ లోతా లక్ష్మణరావు,మండల టిడిపి అధ్యక్షుడు గొల్లపూడి పెద్దిరాజు,మండల కార్యదర్శి క్లస్టర్ ఇంచార్జి ముప్పన కేశవ్,,గణజాల తాతారావు, ఎంపీటీసీనల్లా సత్తిబాబు,మండలం నుండి వచ్చిన యూనిట్ ఇంచార్జి లు,బూత్ ఇంచార్జి లు, కో-ఇంచార్జి లు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఖనిజ సంపద కూటమి పార్టీల ఖజానాకా?



- రాష్ట్రాన్ని కొల్లుగొడుతున్న కూటమి ప్రభుత్వం
- రాష్ట్ర వైకాపా మహిళా విభాగ ఉపాధ్యక్షురాలు జమ్మలమడక నాగమణి

**కాకినాడ,మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో మట్టి మాఫియా పేరుతో కొల్లగొడుతున్న మైనింగ్, రాష్ట్ర ఖజానాను ప్రయివేటు వ్యక్తులకు దారాదత్తం చేయడంలో కూటమి ప్రభుత్వం నిరంకుశత్వంగా వ్యవహరించడంపై రాష్ట్ర వైకాపా మహిళా విభాగ ఉపాధ్యక్షురాలు జమ్మలమడక నాగమణి దుయ్యపట్టారు. సోమవారం కూటమి పాలన చేస్తున్న అవినీతిని ఎండగడుతూ మీడియాకు ఒక ప్రకటన విడుదల చేసారు. ఈ సందర్భంగా జమ్మలమడక మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రోజురోజుకు అవినీతిమయంలో కూరుకుపోతూ.. అక్రమ పరిపాలన కొనసాగిస్తుందన్నారు. విజయవాడ రూరల్‌లకు సంబంధించి కొత్తూరులో ఉన్న 150ఎకరాల విస్తీర్ణంలో ఉన్న చెరువులో మట్టిని ఓ ప్రయివేటు వ్యక్తి తన పొలంలో మెరకు చేసుకునేందుకు అనమతులు ఇచ్చారని... ఈ వార్త కథనం తెలుగుదేశం పార్టీకి, కూటమి ప్రభుత్వంకు మానస పుత్రికగా ఉన్న ఏబిఎన్ ఆంధ్రజ్యోతి పత్రికలో ప్రచురించడం జరిగిందన్నారు. స్థానిక గ్రామస్తులు ఎన్నో పర్యాయాలు ఒత్తిడికి గురయ్యి ఉన్నతాధికారులు, ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్ళడంతో తప్పని పరిస్తితిలో ఆ పత్రిక ప్రచురించడం జరిగిందన్నారు. ఆ వ్యక్తికి కేవలం 5వేల క్యూబిక్ మీటర్లకే అనుమతి ఇస్తే, లక్ష క్యూబిక్ మీటర్లు త్రవ్వాడంటే ఎంత అక్రమానికి పాల్పడ్డాడో అవగతమవుతోందన్నారు. తాడేపల్లిలో ఉన్న అతని వ్యవసాయ భూమిలో త్రవ్వుకునేందుకు 2 సర్వే నెంబర్లు ఇచ్చి, అక్కడ మానేసి కొత్తూరులో ఉన్న చెరువులో మట్టిని త్రవ్వి పది ఇటుక బట్టీ పరిశ్రమలకు, రియల్ ఎస్టేట్ భూముల్లోకి మట్టిని తరలించారని ఆగ్రహించారు. ఇదంతా ఎవరబ్బ సొమ్ము అని అనుమతులు ఇచ్చారని ప్రశ్నించారు. భారీ యంత్రాలతో పగలు రాత్రి అన్నది లేకుండా పెద్ద గుంతలతో మట్టిని త్రవ్వుచున్నారన్నారు. భవిష్యత్తులో రైతులకు ఉపయోగించుకునేందుకు వీలు లేకుండా చెరువును తయారు చేసారంటే ప్రభుత్వం ఏస్థాయిలో అవినీతిలో కూరుకుపోయిందో ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. ఏపిఎండిసికి కూటమి ప్రభుత్వం ఖజానా తళాలు ఇచ్చేసి, వారికి ఎంత కావల్సి వస్తే అంత రుణాలు తెచ్చుకోండని చెప్పడంపై జమ్మలమడక ఆగ్రహించారు. వారికి ఎవరిచ్చారు అధికారం..రాష్ట్రం కూటమి చేతుల్లో పెట్టారంటే.. ప్రజలకు మేలు చేస్తారని కానీ కీడు చేస్తారని కాదన్నారు. ప్రజల నుంచి ఎంత పిర్యాదులు చేసినా అక్కడ ఉన్న ఏడి, డిడి కానీ మాట్లాడకపోవడం దారుణమన్నారు.వాంతా అవినీతిలో కూరుకుపోయి రాష్ట్రంను కొల్లగొట్టేసి ఎందుకు పనికీరాకుండా చేస్తున్నారని, రాబోయేరోజుల్లో ప్రజలుకూటమి ప్రభుత్వాన్ని క్షమించరన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ఖనిజ సంపదను తన సొంత ఖజానాగా అనుకుని రాష్ట్రంను ఎందుకు పనికిరాకుండా చేస్తున్నారన్నారు. వైకాపా ప్రభుత్వంలో వచ్చిన నిధులు, మెడికల్ కాలేజిలు వచ్చి ఉంటే..కూటమి ప్రభుత్వంలో ఏదో వచ్చినట్లుగా గొప్పలు చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. కేంద్రం మెడికల్ కాలేజిలకు అనుమతులు ఇస్తుంటే కూటమి ప్రభుత్వం చేతకాని ప్రభుత్వంలా మా వద్ద ఎలాంటి సౌకర్యాలు లేవని చెప్పుకొని, ప్రయివేటు కాలేజీలకు కొమ్ము కాస్తున్నారన్నారు. ఇలా ఏది చూసినా ప్రయివేటు వ్యక్తులకు దారాదత్తం చేస్తున్నారన్నారు. ప్రజలు గమనిస్తున్నారని, సరైన సమయంలో బుద్ధి చెబుతారని జమ్మలమడక నాగమణి అన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధికి విజన్ 2047 ఎంతగానో ఉపయోగం- ఎమ్మెల్యే రాజప్ప



**పెద్దాపురంరూరల్,మేజర్‌న్యూస్:**నియోజకవర్గ అభివృద్ధికి విజన్ 2047 ఎంతగానో ఉపయోగ పడుతుందని, ప్రజల సంక్షేమంకోసం మరింత సమర్థవంతంగా పనిచేయవలసి ఉంటుందని పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. సోమవారం పెద్దాపురం ఆర్డీఓ కార్యాలయం ఆవరణలో ప్రతిపాదించిన విజన్– 2027 భవనాన్ని ఎమ్మెల్యే చినరాజప్ప, ఆర్డీఓ శ్రీరమణితో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో అనుసరిస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను, మార్గదర్శకాలను అనుసరిస్తూ, పెద్దాపురం నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్ళాలని, విజన్ టీం సభ్యులకు ఎమ్మెల్యే రాజప్ప సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ ఛైర్మన్ రాజా సూరిబాబురాజు, ఆర్డీఓ కార్యాలయ డిటి భానుకుమార్, విజన్ టీం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# కాలేయ మార్పిడికు రూ.10 లక్షల చెక్కు అందించిన మంత్రి వాసంశెట్టి సుభాష్



- పేదల బతుకులకు భరోసాగా సీఎం సహాయనిధి తోడ్పాటు

**రామచంద్రపురం, మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా కాలేయ మార్పిడి (లివర్ ట్రాన్స్ ప్లాంటేషన్) కోసం మంజూరైన రూ.10 లక్షల ఎల్ఓసి చెక్కును రాష్ట్ర కార్మిక శాఖమంత్రి వాసంశెట్టి సుభాష్ బాధితునికి సోమవారం మంత్రి క్యాంపు కార్యాలయంలో అందజేశారు. రామచంద్రపురం నియోజవర్గం ఉట్రుమిల్లి గ్రామానికి చెందిన గాదంశెట్టి లక్ష్మీనారాయణ కాలేయ సంబంధిత వ్యాధితో బతుకు పోరాటం చేస్తున్నాడు. తన ప్రాణాలు కాపాడాలంటూ మంత్రి సుభాష్ ను కలిసి అభ్యర్థించారు. బాధితుని సమస్య పట్ల స్పందించిన మంత్రి ముఖ్యమంత్రి సహాయ నిధికి సిఫారసు చేశారు. మంత్రి సుభాష్ సిఫారసు మేరకు మంజూరైన లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్ఓసి) ను సోమవారం అందించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ రాష్ట్రానికి పెద్దకొడుకుగా సీఎం చంద్రబాబు నాయుడు వ్యవహరిస్తూ పేదల కష్టసుఖాల్లో పాలు పంచుకుంటున్నారన్నారు. వైద్య సహాయం అందక ఏ ఒక్కరూ ఇబ్బంది పడకూడదు అనే ఆశయంతో సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారన్నారు. ఆయన అడుగుజాడల్లోనే తామంతా నడుస్తూ ప్రభుత్వ పరంగా, వ్యక్తిగతంగా సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. సీఎం సహాయ నిధితో మెరుగైన ఆరోగ్యం పొంది త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. తన పరిధిలో ఉన్న ఏ సహాయం చేయడానికి అయినా తాను ముందు వరసలో ఉంటానని ఈ సందర్భంగా గుర్తు చేశారు. రూ.10 లక్షలు చెక్కును అందించిన మంత్రి సుభాష్‌కు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# వెంకన్న ఆలయం...భక్తజన శోభితం

- స్వామివారి సన్నిధిలో రాష్ట్ర అటవీ శాఖ అడ్వైజర్ నాగబాబు



**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ :** కోనసీమ తిరుమలగా ప్రసిద్ధిగాంచిన వాడపల్లి వెంకటేశ్వర స్వామివారి ఆలయం సోమవారం భక్త జనంతో నిండింది. ఏడు వారాల నోము నోచుకునే భక్తులతో సోబిల్లింది. ఆలయ పరిసరాలన్నీ భక్తుల గోవింద నామ స్మరణతో ప్రతిధ్వనించాయి. వచ్చిన భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

స్వామివారిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అటవీ శాఖ ఐటి అడ్వైసర్ పెన్నమరెడ్డి నాగబాబు సతీ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకి ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు. ఆలయంలో శ్రీనివాస ప్రాంగణం నందు నూతనంగా నిర్మిస్తున్న వకుళమాత భవన పనుల్లో భాగంగా పిల్లర్ నిర్మాణ పనులకు కూటమి నాయకులు, కాబోయే చైర్మన్ ముదునూరి వెంకటరాజు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు ముదునూరి రాంబద్రరాజు తదితరులు ఉన్నారు.

# పాఠశాల భవనం ఏర్పాటుకు ఐటీడీఏ పివో హామీ



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** రంపచోడవరం మండలం బొర్నగూడెం గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల భవన నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని ఐటీడీఏ పివో కట్టా సింహాచలం పేర్కొన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మంచి విద్యను అందించాలని ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి సింహాచలం సంబంధిత అధికారులను, ఉపాధ్యాయులను ఆదేశించారు. సోమవారం రంపచోడవరం మండలం బొర్నగూడెం గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను ప్రాజెక్ట్ అధికారి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం మాట్లాడుతూ ప్రస్తుత స్కూల్ భవనం బాగోలేక పాకలో విద్యాబోధన జరుగుతుందని గ్రామస్తులు పివో దృష్టికి తీసుకురావడం జరిగింది. ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న బాల బాలికలకు పాకలో కాకుండా పక్క భవనంలో బాల బాలికలకు విద్య బోధన చేయాలన్నారు. స్కూల్ భవనం ఏర్పాటుకు చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆయన అన్నారు. విద్యార్థులందరికీ నోటు పుస్తకాలు, పుస్తకాలు అందినది, లేనిది అడిగారు. అదేవిధంగా ప్రభుత్వ నిబంధనలు ప్రకారం మధ్యాహ్నం భోజన పథకం పక్కాగా అమలు చేయాలన్నారు.

## ఖండవల్లిలో "సుపరిపాలనలో - తొలి అడుగు"



**పెరవలి, మేజర్‌న్యూస్ :** ఖండవల్లి గ్రామంలో జులై 7వతేదీ సోమవారం నిడదవోలు నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ బురుగుపల్లి శేషారావు ఆధ్వర్యంలో "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా శేషారావు నాయకత్వంలో తెదేపా జనసేన శ్రేణులు కూటమి కార్యకర్తలు ఖండవల్లి గ్రామంలో ఇంటింటికి వెళ్లి గత ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించి, వారి అభిప్రాయాలు తెలుసుకోవడం జరిగింది.

ఈ కార్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షుడు అతికాల కృష్ణమ్మ ఖండవల్లి గ్రామ సర్పంచ్ నాగరాజు, రెడ్డి సత్యనారాయణ, సాన బోయిన హనుమంతు గ్రామ టిడిపి అధ్యక్షుడు కదలి సత్యనారాయణ, వాకలపూడి వీర్రాజు, నల్లకుల వెంకటేశ్వరరావు, కంటిపూడి సూర్యనారాయణ, వర్రె పెద్దబ్బులు ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తూర్పులో మార్గదర్శి బంగారు కుటుంబం తొలి అడుగు



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేదరికం లేని సమాజం , విజన్ 2047 లక్ష్య సాధన కోసం తీసుకున్న చర్యలపై ఫలితాలు సాధించడం దిశలో తూర్పు గోదావరి జిల్లాలో తొలి అడుగు వేసిందనీ జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ - పిజిఆర్ఎస్ లో పోసిబాబు కుమారుడు మోహన్ కలెక్టర్‌ను కలిసి రవళి స్పిన్నింగ్ మిల్లులో కొత్తగా నియామకం పొందిన పోస్టు వివరాలు తెలియ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, పేదరికం లేని సమాజం కోసం మార్గదర్శి బంగారు కుటుంబం కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. అందులో భాగంగా 10 శాతం ఆయా ప్రాంతాల్లో మెరుగైన ఆర్థిక స్థితిలో ఉన్న వ్యక్తులు, వివిధ పారిశ్రామిక సంస్థలు తోడ్పాటు తో నిరుపేదలుగా ఉన్న 20 శాతం మందిని ఉన్నత స్థాయి కి తీసుకుని వెళ్లడం జరుగుతుందని పేర్కొన్నారు. ఆమేరకు రవళి స్పిన్నింగ్ మిల్లు యాజమాన్యం జీవనోపాధి కల్పన కోసం ముందుకు రావడం జరిగిందన్నారు. అదే సమయంలో ఎస్. పోసిబాబు కుటుంబానికి మార్గదర్శిగా తాను ముందుకు వచ్చినట్లు కలెక్టర్ పి ప్రశాంతి తెలిపారు. రవళి యాజమాన్యం పోసిబాబు కుమారుడు మోహన్ కి తన విద్య అర్హత, ప్రస్తుతం కల్పించిన నూతన బాధ్యతను సమర్ధవంతంగా నిర్వహించడం కోసం అవసరమైన నైపుణ్యం పెంచే శిక్షణ ఇవ్వడం అభినందనీయం అన్నారు. ఇదే తీరును మార్గదర్శి గా ముందుకు వొచ్చిన వ్యక్తులు, సంస్థలు ఆ మేరకు కృషి చేయాలని కోరారు.

ఈ సందర్భంగా మోహన్‌ను కలెక్టర్ పి ప్రశాంతి అభినందిస్తూ, అందివచ్చిన అవకాశం సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పి ప్రశాంతి సూచించారు. ఉన్నత స్థాయి కి చేరుకొని మరికొందరికి అండగా నిలిచే బాధ్యత తీసుకోవడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. ఈ సందర్భంగా సనమంద్ర మోహన్ వివరాలు తెలియ చేస్తూ, రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు జూలై ఒకటవ తేదీన మాగ్రామం కు వొచ్చిన మా ఇంటికి రావడం మా జీవితాల్లో మరుపురాని సంఘటన అని పేర్కొన్నారు. రవళి స్పిన్నింగ్ యూనిట్ 5 లో జూనియర్ ఫిట్టర్ గా పనిచేస్తున్న తనకి క్యాప్రికన్ డిస్టిలరీ పోస్టు ఇవ్వడం జరిగిందనీ తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పేదరికం లేని సమాజం కోసం మా కుటుంబ పరిస్థితి తెలుసుకుని, ఆమేరకు నైపుణ్యం పెంచే శిక్షణా కార్యక్రమాలు చేపట్టవలసినగా రవళి యాజమాన్యం కి సూచించడం జరిగింది. తనకి క్యాప్రికన్ డిస్టిలరీ లో తగిన శిక్షణ ఇవ్వాలని నిర్ణయం తీసుకోవడం ,ముందస్తుగా ఆ పోస్టులో నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వారికి మీ ద్వారా కృతజ్ఞతలు తెలియ చెయ్యడం కోసం రావడం జరిగిందని మోహన్ తెలియ చేశారు.

# మందకృష్ణ మాదిగ పోరాట ఫలితమే ఎస్సీ వర్గీకరణ



**-ఎంఆర్పిఎస్ వ్యవస్థాపక రోజే కృష్ణన్న జన్మదినం**
**-రాజవొమ్మంగిలో ఘనంగా జన్మదిన వేడుకలు**
**-ఎంఆర్పిఎస్ జిల్లా అధ్యక్షులు మొర్త బుజ్జిబాబు**

**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** ఎంఆర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పోరాట ఫలితం వలనఎస్సీ వర్గీకరణ జరిగిందని జిల్లా ఎంఆర్పిఎస్ అధ్యక్షులు మొర్త బుజ్జిబాబు ( అప్పారావు) అన్నారు. సోమవారంరాజవొమ్మంగి ఎస్సీ కమ్యూనిటీ హాల్ నందు ఎంఆర్పిఎస్ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ 60వ జన్మదిన వేడుకలు జిల్లా అధ్యక్షులు మొర్తబుజ్జి బాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బుజ్జి బాబు మాట్లాడుతూ మాదిగజాతి ఉద్ధరణ కోసం కృష్ణన్న తన యవ్వన ప్రయాన్ని, ఎన్నో త్యాగాలు చేసి కష్ట నష్టాలు ఓర్చి ఏపీలోని ప్రకాశం జిల్లాలో ఈదిగమూడి అనే గ్రామంలో 1994 జూలై 7న మాదిగ రిజర్వేషన్ సమితి( ఎంఆర్పిఎస్) స్థాపించడం జరిగింది. గత 31 ఏళ్లుగామాదిగ రిజర్వేషన్ వర్గీకరణ కోసం ఎన్నో పోరాటాలు చేసి, లాటి దెబ్బలు తిని, జైలు జీవితం గడిపి ఎస్సీ వర్గీకరణ ఫలాన్ని జాతికి అందించిన మహోన్నత వ్యక్తి మంద కృష్ణ మాదిగ పుట్టినరోజు వేడుకలు మన మధ్య జరుపుకోవడం మనందరి అదృష్టమని బుజ్జి బాబు అన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి గ్రామస్తులకుపంచి పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో అయినవిల్లి తాతారావు, కోరుబిల్లి నూకరాజు, బోడ పాటి కామరాజు, అయినవిల్లి అఖిల్, పెద్దాడ నూకరాజు, మహిళలు, చిన్నారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## దళిత మహిళపై అధికార పార్టీ

# నాయకుల దాడి అమానుషం

**- మాజీ ఎమ్మెల్యే సత్తి**



**అనపర్తి,మేజర్‌న్యూస్ :** అనపర్తి నియోజక వర్గంలో అధికార పార్టీ నాయకులు, కార్యకర్తల దౌర్జన్యాలు చాలా అమానుష మని, ఎన్ని దౌర్జన్యాలు చేసిన బాధితులకు అండగా నిలబడతామని, న్యాయపోరాటం చేస్తామని అనపర్తి మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి అన్నారు. మండలం లోని, దుప్పలపూడిలో దళిత మహిళపై అధికార కూటమికి చెందిన పచ్చ నేతలు దాడి దాడి చేయడం జరగడం చాలా దురదృష్టకరమని, అధికార పార్టీ నేతలు ఇక్కడితో ఆగకపోతే తీవ్రమైన పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. దళిత మహిళా, యువకులపై అధికార తెలుగుదేశం పార్టీ నాయకుడు నల్లమిల్లి వెంకటరెడ్డి (ఎన్.వి) తన అనుచరులతో కలిసి దాడి చేసిన ఘటన కలకలం సృష్టిస్తోంది.దాడిలో గాయపడి అనపర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బుంగ వీరబాబు, కొమ్ము బుజ్జి, ఇతర బాధితులను వైయస్ఆర్‌సీపీ నాయకులు పరామర్శించారు. బాధితుల నుంచి ఘటన వివరాలు తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే సూర్యనారాయణ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఇంతకుముందు సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉన్నవారిపై, వైయస్ఆర్‌సీపీ కార్యకర్తలపై కూడా దాడులు చేశారు. ఇటీవల ఒక జర్నలిస్టుని కూడా బలవంతంగా బంధించి, ఖాళీ బాండుపేపర్లపై సంతకాలు చేయించారనీ. ఇదే విధంగా గతంలో జరిగిన ఓ ప్రమాదం వ్యవహారంలో సెటిల్‌మెంట్ పేరుతో బాధితుల్ని డబ్బు కోసం బెదిరించడం, అడిగినంత ఇవ్వలేదని ఇసుప రాడ్లతో దాడి చేయడం పోలీసుల నిర్లక్ష్యానికి నిదర్శనమని సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. దళిత మహిళ పై దాడి చేసిన నిందితులు ప్రస్తుతం రామవరంలోని ఎమ్మెల్యే నివాసంలో ఆశ్రయం పొందుతున్నారని. ఇది ప్రజాస్వామ్యానికి, మహిళల హక్కులకు ఎదురుదెబ్బ అని అన్నారు. ఎన్నికల సమయంలో మహిళా సాధికారికత గురించి గొప్పగా మాట్లాడిన ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి, ఇప్పుడు మహిళలపై దాడులను ప్రోత్సహించడం తీవ్రంగా ఖండించదగినదని పేర్కొన్నారు. ఈ ఘటనలపై కేసులు నమోదు చేసి, నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలని, బాధితులకు న్యాయం జరగకపోతే వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున ప్రజా పోరాటం చేస్తాం అని ఆయన హెచ్చరించారు.

## ప్రకృతి విపత్తులను ఎదుర్కొనేందుకు యంత్రాంగం సిద్ధంగా ఉండాలి

**-ఆర్డీవో కే.మాధవి**




**ఐ.పోలవరం, మేజర్ న్యూస్ :** గోదావరి వరదలు ప్రకృతి విపత్తులు, తుఫాన్లు సమర్ధవంతంగా ఎదుర్కొనేందుకు మండల స్థాయి యంత్రాంగం సన్నద్దం కావాలని ఆర్డిఓ కే.మాధవి సూచించారు సోమవారం స్థానిక ఎంపీడీవో కార్యా లయంలో మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించి రుతుపవనాలు గోదావరి వరదలు సమీ పిస్తున్న నేపథ్యంలో ముంపు బాధితులను ఆదుకునేందుకు అన్ని విధాలుగా సర్వ సన్నద్ధం కావాలని ఆదేశించారు. వరదలు ఎదుర్కొనేందుకు ప్రమాద హెచ్చరిక స్థాయిల ను బట్టి కార్యాచరణ ప్రణాళికలను రూపొం దించుకుని ఆయాహెచ్చరికల నేపథ్యంలో చేపట్టాల్సిన సహాయ కార్యక్రమాలను సమర్ధ వంతంగా చేపట్టి ఎటువంటి ఆస్తి ప్రాణ నష్టం కలుగకుండా అప్రమత్తంగా వ్యవహరిం చాలన్నారు. జిల్లా యంత్రాంగం జిల్లాలో ఏ హెచ్చరిక స్థాయిలో ఏఏ ప్రాంతాలు ముంపు బారిన పడతాయో నిర్దిష్ట ప్రామా ణిక నివేదికను రూపొం దించడం జరిగిందని ఆ ప్రకారం సహాయక చర్యలను చేపట్టాలని సూచించారు. రోడ్లపై చెట్లను తొలగించడం విద్యుత్ సరఫరాను పునరుద్ధరించడం నిత్య అవసరాలు మూడు నెలలకు సరిపడా నిల్వలు చేయడం, పునరావాస్ కేంద్రాలు పడవలను సిద్ధం చేయడం ,జనరేటర్లు సహాయంతో త్రాగునీటి పథకాలు కొనసాగించడం వంటి తాత్కాలిక సహాయక చర్యలపై దృష్టి చారించా లన్నారు. తాసిల్దారు విజయ శ్రీ ఎంపీడీవో శర్మ ఎలక్ట్రికల్ డి ఈ శ్రీనివా సరావు ఆర్డబ్ల్యూఎస్ డీఈ రాంప్రసాద్ సిఐ మోహన్ రావు ఎస్ఐ రవీంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

## హిందూ ధర్మపరిరక్షణకే పిఠాపురం దత్త పీఠానికి పాదయాత్ర

**- శృంగవక్షం నాగానంద సరస్వతి**



**రావులపాలెం, మేజర్ న్యూస్ :** హిందూ ధర్మ పరిరక్షణ కు పంతొమ్మిది సంవత్సరాలుగా భీమవరం సమీపంలోని శృగవృక్షం నుంచి పిఠాపురం స్వయంభు శ్రీ దత్త క్షేత్రంకు పాదయాత్ర చేపడుతున్నట్లు శ్రీశ్రీశ్రీ సాయి దత్త నాగానంద సరస్వతి మహరాజ్ తెలిపారు. తొలి ఏకాదశి సందర్భంగా ఆదివారం నుంచి ప్రారంభమైన ఈ పాదయాత్ర సోమవారం మధ్యాహ్నం రావులపాలెం మీదుగా ఆలమూరు చేరుకుంది. ఈ సందర్భంగా నాగానంద సరస్వతి మాట్లాడుతూ హిందుత్వం ప్రతి గడపగడపకు చేరేందుకు ప్రజలను చైతన్యవంతం చేయడానికి ఈ పాదయాత్ర నిర్వహిస్తున్నామన్నారు. 19 సంవత్సరాల నుంచి వరుసగా ఈ పాదయాత్ర చేస్తున్నామని అయితే కరోనాలో ఒకసంవత్సరం చేయడానికి వీలుపడలేదన్నారు. నాలుగు రోజుల పాటు జరిగే ఈ పాదయాత్రకు గ్రామ గ్రామం నుంచి విశేష స్పందన వస్తుందన్నారు. తమ శిష్యబృందంతో కలిసి పాదయాత్ర చేస్తున్నప్పుడు మధ్యలో పలు గ్రామాల భక్తులు పాదయాత్రలో భాగస్వామ్యం అవుతున్నారన్నారు. సోమవారం రాత్రి మండపేటలో బసచేసి మంగళవారం తాపేశ్వరం, ద్వారపూడి, అనపర్తి మీదుగా పెదబ్రహ్మదేవం చేరుకుని బసచేస్తామన్నారు.అక్కడ నుంచి బుధవారం పిఠాపురం దత్త పీఠానికి చేరుకుంటామన్నారు. అదేరోజు తిరిగి శృంగవృక్షం చేరుకుని గురుపౌర్ణమి వేడుకలలో పాల్గొంటామని నాగానంద సరస్వతి తెలిపారు.